నవతెలంగాణ 1
హైదరాబాద్
ఆదివారం 22 జనవరి 2023

ఓయూ వీసీని కలిసిన విద్యార్థి నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగిందంటూ ఓయూ వీసీ ప్రో. రవీందర్ యాదవ్‌కు శనివారం సాయంత్రం పీహెచ్‌డీ ఆహేవహులు కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. పీహెచ్‌డీ ప్రవేశపరీక్షకు సంబంధించి కనీస అర్హత మార్కులను ఓసీలకు 25 మార్కులు, బీసీలకు 20 మార్కులు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఎలాంటి కనిస అర్హత మార్కులు లేకుండా ఇంటర్వ్యూలకు పిలిచి ఖాళీగా ఉన్న సీట్లను నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరత్ నాయక్, రమేష్, అశోక్ నాయక్, నాగరాజు గౌడ్, రాజు నేత, మధు యాదవ్ , పాల్గొన్నారు.

సింహవాహిని దేవాలయ చైర్మెన్‌కు జాతీయ ఐక్యత అవార్డు



నవతెలంగాణ-ధూల్‌పేట్

లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ చైర్మెన్ (ఫోర్ మెన్ కమిటీ) పోసాని సురేందర్ జాతీయ ఐక్యత అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాజి మంత్రి సి . కృష్ణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. సురేందర్ ముదిరాజ్ చేస్తున్న సేవలను అభినందించారు. అదే విధముగా సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడాలని ఉత్తేజపరిచారు. ప్రత్యకంగా యువత సమాజ శ్రేయస్సుకు ఎప్పుడు ముందు నడవాలని సూచించారు

కొల్లూరు 'డబుల్' ఇండ్ల సముదాయం అద్భుతం

- కొల్లూరులో పర్యటించిన హౌసింగ్, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హౌసింగ్, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ శనివారం కొల్లూరులో పర్యటించి డబుల్ బెడ్ రూం ఇండ్లు డిగ్నిటీ హౌసింగ్ ప్రాజెక్ట్‌ను పరిశీలించింది.రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన గల కమిటీ రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో ఏర్పడిన కమిటీ తెలంగాణలో అమలు చేస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం పై అధ్యయనం చేయడానికి హైదారాబాద్‌కు వచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిగ్నిటీ హౌసింగ్ పథకం గురించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ కమిటీ సభ్యులకు వివరించారు. భారత ప్రభుత్వం పీఎంఏవై (అర్బన్) పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తక్కువ పేదలకు ఆశ్రయం కల్పించడానికి



తెలంగాణ ప్రభుత్వం కొల్లూరులో 15660 2 బీహెచ్‌కే గృహాలు నిర్మించారు. పేదలు ఆత్మ గౌరవంతో బతుకాలనే ఉద్దేశంతో లబ్దిదారులకు ఉచితంగా అందిస్తున్నారు. ఈ పథకంలో ఒక ఇంటి యూనిట్ ధర రూ. 6.05 లక్షలు. ఇందులో మౌలిక సదుపాయాల ఖర్చు రూ.75 వేలు. భారత ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలు కాగా రాష్ట్ర వాటా రూ.4.55 లక్షలులని వివరించారు.

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు విజన్ మేరకు రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కమిటీ సభ్యులకు తెలియజేశారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలు తీరును కమిటీ సభ్యులు అడిగి తెలుసుకుని ఇంత బృహత్తర గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. కమిటీ సభ్యులు గృహ సముదాయాల చుట్టూ తిరిగి ఫ్లాట్లను పరిశీలించారు. నిర్వహణ ఖర్చులను భరించేందుకు ఆదాయ ఉత్పత్తికి వినూత్న చర్యలు చేపట్టడాన్ని సభ్యులు అభినందించారు. సంగారెడ్డి కలెక్టర్ శరత్, రంగారెడ్డి కలెక్టర్ అమోయ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ లు సంతోష్, ప్రియాంక అలా హౌసింగ్ అధికారి సురేష్ కుమార్,రెవెన్యూ, పోలీసు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని గత పాలకులు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

గత పాలకులు అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.అంబర్ పేట డివిజన్ పరిధిలోని ఓవైసీ నగర్‌లో రూ. 9 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రయినేజీ పైప్ లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని నగరంలోని అత్యుత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ప్రజలు ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను కలవచ్చని



చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ మాజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ్ ముదిరాజ్, నాయకులు ఆమునూరి సతీష్ బాబ్లీ, రాగుల ప్రవీణ్ పటేల్, ఆకుల మల్లేష్, శ్రీనివాస్ గుప్తా, మహేష్ ముదిరాజ్ సంతోష్ చారి, విష్ణు తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

- ఐద్వా నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు,బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వా నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి డిమాండ్ చేశారు. ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు దేశంలో ఏ రంగంలోనూ రక్షణ లేకుండా పోతోందన్నారు. మహిళలు క్రీడారంగంలో రాణిస్తూ దేశానికి బంగారు పతకాలు సాధిస్తూ దేశానికి గర్వ కారణంగా ఉంటున్నా ఇంకోవైపు వారిని లైంగికంగా వేధించడం ఆందోళనకరమన్నారు. బీజేపీ ఎంపీ అయిన బ్రిజ్ భూషన్ ఇటువంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని ఒకవైపు బేటీ బచావో అని చెప్తున్న బీజేపీ నేతలు చేతలలో ఇటువంటి చర్యలకు పాల్పడడం దుర్మార్గమని చెప్పారు. బ్రిజేభూషన్ ను తక్షణం అరెస్టు చేయాలని ఐద్వా హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐద్వా నగర నాయకులు వరలక్ష్మి, రాణి, అన్నమ్మ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఇఫ్లూలో విద్యార్థిని అనుమానాస్పద మృతి

- ఆత్మహత్యగా కేసు నమోదు చేసిన పోలీసులు
- పూర్తి విచారణ జరపాలంటున్న విదార్థిని తల్లిదండ్రులు

నవతెలంగాణ-ఓయూ



హైదరాబాద్ ది ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో పీజీ విద్యార్థిని అనుమానస్పద మతి క్యాంపస్‌లో సంచలనం సృష్టించింది. యువతి హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా, విద్యార్థిని మృతిపై అనుమానాలు ఉన్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. తమ కూతురు మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానా రాష్ట్రం బహంనోలీ జాజ్జర్ ప్రాంతానికి చెందిన అంజలి (22) ఇఫ్లూ వర్సిటీలో ఇంగ్లీష్ సబ్జెక్టులో ఏంఏ సెకండ్ ఇయర్ చదువుతూ క్యాంపస్‌లోని మహలక చందాబాయి (ఎంటీసీ) హాస్టల్ నాలుగో ఫ్లోర్‌లో ఉంటోంది. శనివారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో వర్సటీలో తాను ఉంటున్న హాస్టల్ భవనం నాలుగో అంతస్తు నుంచి దూకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఓయూ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె కుటుంబసభ్యులు హుటాహుటిన నగరానికి చేరుకున్నారు. కాగా కుటుంబ కలహాలతోనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు భావిస్తున్నాయి. అయితే విద్యార్థిని మృతి పట్ల విద్యార్థి సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. యువతి ఫోన్ మాట్లాడుతుండగా కింద పడిపోయిందని పేర్కొన్నారు. దాంతో తోటి విద్యార్థులు వెంటనే క్యాంపస్ లోనే ఉండే వర్సిటీ ప్రొక్టార్ శ్యామ్సన్‌ను, ఇతర అధికారులకు సుమారు 20 సార్లు కాల్ చేసినా స్పందించలేదని, దాదాపు రెండు గంటల వరకు ఎవరూ సంఘటనా స్థలానికి రాలేదని, దీంతో తీవ్ర రక్త స్రావం జరిగి విద్యార్థిని మృతి చెందినట్టు విద్యార్థి సంఘం నాయకులు కుమార్ ఆరోపించారు. లేడీస్ హాస్టల్‌లో సరైన రక్షణ చర్యలు, గ్రీల్స్ లేకపోవడం వల్లే ఆ యువతి కింద పడి చనిపోయిందని ఆరోపిస్తున్నారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు ముజీబ్ ఆహార వితరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బేగంపేట్‌లోని దక్కన్ స్టోర్ భవనంలో చెలరేగిన మంటల కారణంగా రెండు రోజులుగా తీవ్రమైన పోగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దాంతో స్థానికంగా నివసించే సుమారు 200 కుటుంబాలను సికింద్రాబాద్ మండల రెవెన్యూ అధికారి, ఫైర్, పోలీస్ సిబ్బంది సురక్షిత శిబిరంలోకి తరలించారు. ఈ క్రమంలో టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సేవరత్న, సేవా భూషణ్, ప్రజారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం నిరాశ్రయులైన వారి కుటుంబాలతో పాటు పోలీస్, అగ్నిమాపక, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి శాఖాహార భోజన సదుపాయం ఏర్పాట్లు చేసి.. ఆహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మండల రెవెన్యూ అధికారిని శైలజ, జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు బి.శంకర్, వైదిక్ శస్త్ర, శ్రీధర్, మహమ్మద్ వహీద్, శివ కుమార్, ముస్తఫా, చావుస్, అక్రమ్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, అమాయకుల ప్రాణాలతో చెలాగాటం ఆడిన వారిపై కఠినంగా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విపత్తు సమయంలో తమ జీవితాలనూ లెక్కచేయకుండా పనిచేసిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పరీక్ష పే చర్చలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్



పరీక్షపై చర్చలో ప్రతీ విద్యార్థి భాగస్వామ్యం కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.శనివారం జూబ్లీహిల్స్ డివిజన్, ఫిలింనగర్ రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలలో పరీక్షపే చర్చ కార్యక్రమంలో భాగంగా ఆయన ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డితో కలిసి నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. డీవైడీఈఓ శముల్ రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.గౌతమ్ రావు, జీహెచ్‌ఎంసీ అధికారులు సందీప్ సాయి, బద్దం మహిపాల్ రెడ్డి, గడ్డం వెంకటస్వామి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాజకీయాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- వికలాంగుల సంక్షేమ సంఘం డిమాండ్

నవతెలంగాణ-అడిక్‌మెట్

వికలాంగులకు రాజకీయ రంగంలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల సంక్షేమ సంఘం చైర్మెన్ గంగారాం డిమాండ్ చేశారు. 214 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని శనివారం వికలాంగుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం చైర్మన్ గంగారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వికలాంగుల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక చట్టాలు రూపొందించినప్పటికీ అవి అమలులోకి నోచుకోవడం లేదన్నారు. వికలాంగుల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల్లో తెలివి తేటలు, ఆలోచన శక్తి, మేధాశక్తి అద్భుతంగా ఉంటాయని.. వాటిని దేశ అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. 5 శాతం ఉద్యోగాలను డైరెక్ట్‌గా ఇంటర్వ్యూ - రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆయా శాఖ అధిపతులు అమలు చేయడం



లేదని ఆరోపించారు. ఇప్పటికి వరకు ఏ శాఖలో 5శాతం రిజర్వేషన్‌లు అమలు జరగలేదన్నారు. రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను నెలకు రూ. 3000 నుంచి రూ. 5000కు పెంచాలని కోరారు. అదనంగా వికాంగుల కోసం హైదరాబాద్‌లో 10 హాస్టళ్ల మంజూరు చేయాలని అలాగే జిల్లాలలో మరో 15 హాస్టళ్ల మంజూరు చేయాలని కోరారు. "వికలాంగుల బందు పథకం" ప్రవేశపెట్టి ప్రతీ కుటుంబానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, కవిత షేర్ భాష కనకరాజు ఫిరోజ్ ఖాన తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్‌లో ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఫన్ జోన్ ఏర్పాటు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటీర్లు జెమినీ ఎడిబల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా), నాంపల్లిలోని 82వ నుమాయిష్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో సందర్శకుల కోసం ఫన్‌జోన్ ఏర్పాటుచేసింది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, ప్రతీ సంవత్సరం నుమాయిష్‌లో పాల్గొనడంతో పాటుగా, వినియోగదా రులతో అనుసంధానమవుతోంది. సందర్శకులకు వినూత్న మైన యాక్టివిటీలు, స్కీమ్‌లను అందిస్తుంది. ఈ సంవత్స రం, వీరు పెద్ద వయసు వ్యక్తులతో పాటుగా చిన్నారులతో అనుసంధానించడం కోసం, అత్యంత ఆహ్లాదకరమైన స్టాల్‌ను ఏర్పాటుచేసింది. తద్వారా సన్‌ఫ్లవర్ ఆయిల్ విభాగంలో నెంబర్ 1 హోదా పొందిన ఫ్రీడమ్ రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ నిలువడాన్ని వేడుక చేస్తుంది. (రిఫైండ్ ఆయిల్ కాన్స్ ప్యాక్ (ఆర్‌ఓసీపీ) మార్కెట్ ఇన్ ఇండియా (యుంఆర్) పై నీల్సన్ ఐక్యు డాటా, మార్చి 31, 2022తో ముగిసిన సంవత్సరాంతానికి (మ్యాట్) .

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ అత్యంత ఆకర్షణీయ మైన ప్రమోషనల్ ఆఫర్లను తీసుకువచ్చింది. వినియోగదా రులు ఫ్రీడమ్ రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఒక లీటర్ బాటిల్ కొంటే, దానిని నుమాయిష్ వద్ద ప్రత్యేక రాయితీ ధర రూ. 140కు అందిస్తున్నారు. అంతేకాదు రూ. 500 విలువైన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కొనుగోలు చేసిన ఎడల, వినియోగదారులకు హూప్లా రింగ్ గేమ్ ఆడే అవకాశం ఉంది. అక్కడ వినియోగదారులు ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ 500 మిల్లీ లీటర్ల పౌచ్ లేదా 500 మిల్లీ లీటర్ల ఫ్రీడమ్ కచ్చీ ఘనీ మస్టర్డ్ ఆయిల్ ఉచితంగా పొందే అవకాశం ఉంది. అంతే కాదు, నూతన 15 లీటర్ల ఫ్రీడమ్ రిఫైండ్ సన్ ఫ్లవర్ ఆయిల్ టిన్ కొనుగోలు చేసిన వినియోగదారులు, జీఈఎఫ్ ఇండియా నుంచి 500 మిల్లీలీటర్ల ఫస్ట్ క్లాస్ పామోలిన్ ఆయిల్‌ను ఉచితంగా పొందవచ్చు. స్టాల్ వద్ద అత్యంత ఆకర్షణీయమైన సెల్ఫీ జోన్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ "ఈ సంవత్సరం నుమాయిష్‌లో భాగం కావడం పట్ల సంతోషంగా ఉన్నాము. దీనిద్వారా వినియోగదారులతో నేరుగా అనుసంధానమయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భాన్ని మేము సన్ ఫ్లవర్ ఆయిల్ విభాగంలో ఫ్రీడమ్ రిఫై ండ్ సన్‌ఫ్లర్ ఆయిల్‌కు నెంబర్ 1 స్థానం పొందడాన్ని వేడుక చేస్తున్నాము. ఫన్ జోన్‌లో సందర్శకులు ఆస్వాదించడం, ఆటలాడటం, విశ్రాంతి తీసుకో వడంతో పాటు ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్కీమ్‌ల నుంచి ప్రయోజనాలను పొందవచ్చు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌తో మా వినియోగదారుల విలువ ప్రతిపాదనలను వృద్ధి చేయడంతో పాటుగా వినియోగదారులకు ఉత్సాహాన్ని తీసుకువచ్చేందుకు మరిన్ని మార్గాలను సృష్టించేందుకు అన్వేషణ కొనసాగించనున్నాము' అన్నారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ పార్కింగ్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



నాంపల్లి ఎగ్జిబిషన్ కు సంబంధించిన పార్కింగ్ ఏరియాలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పార్కింగ్‌లో ఉన్న ఎలక్ట్రికల్ కారులో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఒక కారు నుంచి మరో నాలుగు కార్లకు మంటలు చెలరేగాయి. సంఘటన స్థలానికి చేరుకున్న గౌలిగూడ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. అగ్ని ప్రమాదం ఘటనతో నాంపల్లి పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

నవతెలంగాణ 2
కుత్బుల్లాపూర్
ఆదివారం 22 జనవరి 2023

శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు 50 బారికేడ్లు వితరణ

నవతెలంగాణ-శామీర్ పేట



రోడ్డు ప్రమాదాలకు బారికేడ్లు దోహదపడుతాయని శామీర్‌పేట సీఐ సుధీర్ కుమార్ అన్నారు. శామీర్‌పేట్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు బేగంపేట్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం స్పందించి మెడికవర్ హాస్పిటల్ ఇన్‌చార్జి డా.రిషికేష్ శనివారం 50 బారికేడ్లను శామీర్‌పేట్ సీఐ సుధీర్ కుమార్‌కు అందజేశారు. మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని సీఐ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ఇన్‌చార్జి డా.రిషికేష్, సుధాకర్, ఎస్సైలు రవికుమార్, మునీందర్, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-దుండిగల్



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గాదయాకర్ రెడ్డి శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని ప్రగతినగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గ్రంథాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రజలకు ఉపయోగపడేలా త్వరలోనే ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి గ్రంథాలయ భవనం కోసం కేటాయించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలేనా..?

- 11 ఏండ్లుగా ధర్నాలు, రాస్తారోకోలు
- అయినా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-మేడ్చల్

విద్యార్థుల భవిష్యత్ కోసం మేడ్చల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని 11 ఏండ్లుగా విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి, జిల్లా మంత్రిలో ఎలాంటి చలనం లేకపోవడం పట్ల పలువురు విద్యా సంఘాల నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు ఇలా ఉన్నాయి..

కొన్నేండ్లుగా సుమారు 1500 మంది విద్యార్థులతో కలిసి పలువురు విద్యా సంఘాలు నాయకులు రోడ్లపై బైఠాయించి, రాస్తారోకో, సమ్మెలు నిర్వహించినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ విషయంలో నిర్లక్ష్యమే జరుగుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే మేడ్చల్ చుట్టు పక్కల 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల నుంచి అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులకు నోచుకుంటారనీ, ఇందుకు మంత్రి మల్లారెడ్డి



సహకరించాలని బీసీ విద్యార్థి సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, వివిధ విద్యా సంఘాల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా డిగ్రీ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయకపోతే భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

కేజీ టు పీజీ విద్య ఎక్కడ : గోదా అరుణ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు

11 ఏండ్లుగా మేడ్చల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తానని హామీనిచ్చిన ప్రభుత్వానికి ఇప్పటివరకు ఎలాంటి చలనం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదు. పేద విద్యార్థులు చదువుకోవాలంటే 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైలు సీఎం దగ్గర పెండింగ్‌లో ఉంది : ఎర్రం ప్రవీణ్ యాదవ్

మేడ్చల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు పోరాటం ఆగదు. కొన్ని రోజుల క్రితం రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఫోన్ లో మేడ్చల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విషయమై మాట్లాడగా మంత్రి స్పందిస్తూ ఫైలు సీఎం దగ్గర ఉంది రాగానే చేస్తాం మని చెప్పారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలంటే ప్రయివేటు కళాశాలలో ఐదంకెల సంఖ్యలో ఉన్న ఫీజులు చెల్లించే స్తోమత లేక ఉన్నత విద్యకు నోచుకోలేక ప్రయివేటు పరిశ్రమల్లో, తల్లిదండ్రులకు తమ వంతు సాయంగా కూలీ పని చేస్తూ చేదోడువాదోడుగా ఉంటున్నారు.

గౌతంనగర్ రోడ్ల పై మురుగు ప్రవాహం



- దుర్వాసన దుర్గంధంతో స్థానికుల ఇక్కట్లు
- రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది. గౌతమ్ నగర్, పలు కాలనీల్లో నిత్యం అంతర్గత ఎక్కడో ఒకచోట రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కనిపిస్తుంటే మరో పక్క డివిజన్ల పరిధిలో అందుకు భిన్నంగా మురుగు రహదారులపై పరుగులు తీస్తూ దర్శనమిస్తున్నాయి. మురుగు ప్రవాహం వల్ల దోమలకు ఆవాకసాలుగా మారి ప్రజలు వ్యాధుల బారినపడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక డ్రైనేజీ లోని పూడికను పారిశుధ్య సిబ్బంది సరైన సమయంలో తొలగించకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు సమస్యకు త్వరితగతిన పనులు పూర్తి చేసి స్థానిక నివాసితులకు మెరుగైన వాతావరణాన్ని కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్గంధంతో స్థానిక ప్రజల ఇబ్బందులు..

మ్యాన్‌హోళ్లలో చెత్తా చెదారం సకాలంలో తొలగించకపోవడం వల్ల తరచూ మురుగు లీకై రోడ్లపై అధికంగా ప్రవహిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. మురుగును తీసి రోడ్లపై కుప్పలుగా వేసి తొలగించక పోవడంతో దుర్వాసన తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీసిన మురుగును వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్లు, చెరువుల సుందరీకరణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హెచ్ఆర్డీసీఎల్ వారు చేపడుతున్న లింకు రోడ్లు, హెచ్ఎండీఏ చేపడుతున్న చెరువుల అభివృద్ధి పనులపై శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రగతినగర్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆయా విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు లింకు రోడ్ల అభివృద్ధికి మంజూరైన నిధులతో పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల సుందరీకరణలో భాగంగా బైరం చెరువు, తుర్క చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి పనులను త్వరలోనే ప్రారంభించేలా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'అలైదా గువేరా' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రపంచ విప్లవకారుడు, ధైర్యశాలి, చేగువేరా కుమార్తె అలైదా గువేర మనవరాలు ప్రొఫెసర్. ఎస్తిఫెయినా గువేరా నేడు సాయంత్రం 3 గంటలకు నగరంలోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నారనీ, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.ఉమా మహేష్ శనివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దంలో ప్రపంచంలో అనేక దేశాలు అమెరికా, బ్రిటన్. సామ్రాజ్యవాద దేశాల పరిపాలనలో ఉన్నప్పుడు మెజార్టీ దేశాలు స్వాతంత్రం కోసం పోరాడుతున్న సందర్భంలో ఆయా దేశాలకు మద్దతుగా సోషలిస్టులు, కమ్యూనిస్టులు పిలుపునిచ్చి వారి స్వతంత్ర ఉద్యమంలో భాగస్వాములుగా పాల్గొన్నట్టు తెలిపారు. అలా అమెరికాకు కూతవేటు దూరంలో ఉన్న క్యూబా అమెరికా పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు అర్జెంటీనలో పుట్టి క్యూబా దేశానికి స్వాతంత్ర్యం కోసం గెరిల్లా యుద్ధంలో పాల్గొని బాటిస్ట్ ప్రభుత్వాన్ని కులగొట్టి క్యూబా ప్రజలకు ఉచిత విద్య,వైద్యం అందించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం బొలివియా దేశ స్వతంత్ర కోసం పోరాడుతూ అమెరికా, సీఐఏ ఏజెంట్లకు చిక్కి చంపబడ్డారనీ, అలా ఒక దేశంలో పుట్టి ఇతర దేశాల విముక్తి కోసం పోరాడిన విప్లవకారుడు చేగువేరా అన్నారు. నేటికీ క్యూబా దేశం ప్రపంచ ప్రజలు కరోనాతో బాధపడుతుంటే సుమారు 40 దేశాలకు తమ వైద్య సిబ్బందిని పంపించి సహాయం చేసిందని దానికి కారణం అక్కడ సోషలిస్టు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలే కారణమన్నారు.

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శామీర్ పేట



శామీర్‌పేట మండల తహసీల్దార్ టి.సత్యనారాయణ శనివారం గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి కొమురయ్య మాట్లాడుతూ సంఘం పేరుతో క్యాలెండర్ గొల్లకురుమల ఐక్యతకు ఉపయోగపడుతుందన్నారు. దీనికి పరోక్షంగా కొంతమంది పరోక్షంగా సహకరించి మద్దతు తెలుపుతున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సొసైటీ అధ్యక్షులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. జిల్లాలో గొల్లకురుమల సమస్యలు పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పోరాటం చేసేది ఒక్క గొర్రెల మేకల పెంపకందారుల సంఘమే అన్నారు. జిల్లాలో గొర్రెల మేకల పెంపకందారులు అనేకమైన సమస్యలు ఉన్నాయన్నారు. 559, 1016 జీవోలు గొర్రెల కాపారులకు బీమా పథకం, గొర్రెల కు ఇన్సూరెన్స్ ప్రవేశపెటాలానీ, పశు వైద్యుల ఖాళీ పోస్టులు పూర్తి చేసి గొర్రెలకు వైద్యలకు అందుబాటులోకి రావాలని ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం గొల్ల కురుమలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంసీఎస్ సంఘం జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, ఉపాధ్యక్షుడు నర్ల రాములు, బీఆర్ఎస్ శామీర్‌పేట మండల అధ్యక్షుడు సుదర్శన్, సర్పంచులు బాలమని, గురక కుమార్, ఉపసర్పంచ్ నర్ల రమేష్, కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్, సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య యాదవ్, బత్తుల ప్రభాకర్, తుర్కపల్లి వార్డ్ మెంబర్ భూలక్ష్మి దామోదర్, అలియాబాద్ వార్డ్ మెంబర్ గుదే వెంకటేశం, ఎక్స్ వార్డ్ మెంబర్ నర్ల యాదగిరి, పట్టెల గణేష్ నర్ల మేకల కుమార్, సంఘం అధ్యక్షుడు నర్ల స్వామి, సత్తయ్య, గురుకుల రాములు పాల్గొన్నారు.



195 మంది ఐపీఎస్ ట్రైనింగ్ అధికారులు శనివారం టీఎస్‌పీఐసీసీసీని సందర్శించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును సీపీ సీవీ ఆనంద్ వారికి వివరించారు. ఒకే గొడుగు వేదికగా అందుతున్న సేవలను వారికి వివరించారు. ఈ సమావేశంలో డీసీపీ డీ.సునితా రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-మేడ్చల్

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కో-కన్వీనర్ వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల్లో వర్గీకరణ చేసి మాదిగల రుణం తీర్చుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ నెల 24వ తేదీన బీజేపీ జిల్లా కార్యాలయాల ముట్టడికి మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బంగరిగళ్ల శంకర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా నాయకులు, ఎమ్ఎస్‌పి.మండల అధ్యక్షుడు పరశురాం మాదిగ, నాయకులు తుడుం రమేష్ బాబు మాదిగ, స్వామి మాదిగ, గుండ్ల పోచంపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు కుండ భానుచందర్ మాదిగ, రవి మాదిగ, మహేష్, సురేష్ పాల్గొన్నారు.



పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ విద్యార్థులకు సూచించారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ సమీపంలోని భగత్ సింగ్ మార్గ్ లో గల శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ క్యాంపస్‌లో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు, పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు, ప్రిన్సిపాల్, అకాడమిక్ డైరెక్టర్ బిర్రు శోభారాణితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యతోపాటు క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తేనే కలలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు. కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలతో కూడిన విలువలు నేర్పుతున్నామన్నారు. పాఠశాలలో ప్రతి పండుగ విశిష్టత గూర్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, తమ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత హోదాల్లో ఉన్నారని గుర్తు చేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణంగా ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, ఉపాధ్యాయులు సాయిశ్రీ, ప్రశాంతి, స్వప్న, సునీత, భాగ్యరేఖ, శైలజ, లక్ష్మీ ప్రసన్న, రజిత, మహేశ్వరి, అన్నే ఫాతిమా, పద్మ, పుష్ప, సాజిత, ఆసిఫా, సుభాషిని పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

నవతెలంగాణ-కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్ లోని శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల కోసం దేశ వ్యాప్తంగా రూపొందించిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్ (డ్రాయింగ్) పోటీలను బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి హాజరై పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా చదువుపై మక్కువ పెంచుకుని పరీక్షలు రాసి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష సాధన కోసం అంకితభావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ కొరడాల నరేష్, విజిత్, కుమార్ యాదవ్, మణిభూషన్, కమలాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, రఘు, అనిత, శివాజీ, రామకృష్ణ పాల్గొన్నారు.

షరీఫ్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-శామీర్‌పేట

రెండేండ్లుగా శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎండీ.షరీఫ్ గత డిసెంబర్ 9వ తేదీన శామీర్ పేట్ పీఎస్ పరిధిలో పెట్రోలింగ్ విధుల్లో ఉండగా ఒక కారు ఢీ కొట్టగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై యశోద హాస్పిటల్ (సికింద్రాబాద్)లో చికిత్స పొందుతూ గత నెల 10వ తేదీన చనిపోయాడు. నిరుపేద కుటుంబం నుంచి కానిస్టేబుల్ స్థాయికి ఎదిగి, తన కుటుంబం మొత్తంను తన జీతంతో పోషిస్తున్న షరీఫ్ చనిపోవడంతో చాలా బాధాకరమని శామీర్ పేట్ సీఐ సుధీర్ కుమార్ ప్రోత్సాహంతో శామీర్ పేట్ పీఎస్ సిబ్బంది, పేట్ బషీరాబాద్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఇతర దాతల సహకారంతో రూ.25 లక్షలు సేకరించిన చెక్కును బాలానగర్ డీసీపీ కార్యాలయంలో సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా షరీఫ్ తల్లిదండ్రులు, భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ సందీప్, ఏసీపీ రామలింగరాజు, శామీర్ పేట్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, ఎస్సైలు వీరశేఖర్, రవికుమార్, మునీందర్, చంద్రశేఖర్, అనిత, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన 59 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.25,0,1500 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి శనివారం చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహాయం అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి చెందిన 21 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రూ.21,02,436 చెక్కులను శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణారావు, తహసీల్దార్ సురేందర్‌తో కలిసి ప్రగతి నగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లలకు కల్యాణలక్ష్మి వరం లాంటిదన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. పేదల కోసం షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలు ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని సిటీ పాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడారు. డివిజన్‌లో 55 బూత్‌లు స్థాయి కమిటీలు పూర్తి చేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఆలిండియా దళిత సేన అధ్యక్షులు అవిజె జేమ్స్, సువారి శ్రీనివాస్, అమర్ బాబు, పండరి రావు, గూడ ఐలయ్య గౌడ్, సుజాత ధన్ రెడ్డి, నారాయణరెడ్డి గణేష్, వీరేష్ గుప్తా, డివిజన్ నాయకులు సంతోష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, సంపంగి వెంకటేష్, మల్లేష్, అబ్బాస్, ప్రవీణ్, వాసు, ప్రకాష్, సతీష్, గురు, శివ పాల్గొన్నారు.

జెడ్పీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సుభాష్‌నగర్ 130 డివిజన్, సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి శనివారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న సరుకులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అన్నారు. ఏ ఒక విద్యార్థి కూడా ఆకలితో ఉండకూడదనీ, కడుపునిండా తిని చక్కగా చదువుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల వినతి మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అందిస్తున్న ఉచిత నోట్ పుస్తకాలను, పదో తరగతి విద్యార్థులకు కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జావేద్, ఉపాధ్యాయ బృందం, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కార్పొరేటర్ కూతురు రాజ్యలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, లక్ష్మి, విజయ్ కుమార్, జహంగీర్, రాము పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ పరిధిలోని శిల్పా లేఅవుట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శిల్పా లేఅవుట్ ప్రజలు శనివారం మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణారావుని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో 3వ డివిజన్ కార్పొరేటర్ బి.వెంకటరామయ్యతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరతూ వినతిపత్రం అందజేశారు. మేరకు మేయర్ సానుకూలంగా స్పందించి వారి ప్రాంత సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, వాకలపూడి రవికిరణ్, బాలాజీనాయక్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు అర్పిత పాల్గొన్నారు.

ఘనంగా సురేష్, శివ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామ నాయకులు పనుగంటి సురేష్, శివ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు వీర్లపల్లి భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తలారి అశోక్ ముదిరాజ్, గంగారాం, రాజశేఖర్, ప్రవీణ్, నందు, రమేష్, గిరీష్, ఆంజనేయులు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమనీ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పివియన్ కాలనీలోని స్కూల్ దగ్గరలో రూ.45 లక్షలతో చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్‌తో కలిసి పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌఖ్య, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, సతీసుకుమార్, రాముయాదవ్, ఫిట్ల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, ఉపేందర్, సంతోష్, రాందాస్, మోహన్ రెడ్డి, కవిత, బ్రహ్మయ్య, ఉమా, నహీంఖాన్, రవీందర్, మబ్బు కన్నా వైశాలి, ఉమాపతి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మల్కాజిగిరి

మౌలాలి డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌లో రూ.70 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శనివారం ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీలను దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, నాయకులు ఆమినుద్దీన్, సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, రాము యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ నాయుడు, మంద భాస్కర్, ఇబ్రహీం, ఫైజల్, ఆదినారాయణ, చందు, గౌలికర్ దినేష్, షకిల్, నవాబ్, ఇర్ఫాన్, సంతోష్ గుప్త, జోగు శ్రీనివాస్, పిట్ల నాగరాజు, మైముద బేగం, జాన్ బి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ 'కంటి వెలుగు' శిబిరాలను పర్యవేక్షించాలి

- క్వాలిటీ కంట్రోల్ బృందాలు పర్యటించాలి
- బఫర్ వైద్య బృందాలతో ప్రత్యేక క్యాంపులు
- ట్యాబ్ ఎంట్రీలు సమర్థవంతంగా జరగాలి
- కండ్ల అద్దాల స్టాక్‌పై రెగ్యులర్ రివ్యూ తీసుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కంటి వెలుగు శిబిరాలను ప్రతి రోజూ పర్యవేక్షించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. శనివారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలన్నారు. ప్రతి రోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాల ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకుని చిన్న, చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్ ను అధికారులు లు ప్రతి రోజూ పర్యవేక్షించాలన్నారు. అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారీగా ముందుగా సమాచారం అందిస్తే సకాలంలో సరఫరా చేస్తామన్నారు. కంటి పరీక్షల శిబిరాలకు మరింత మంది వచ్చే విధంగా మోబిలైజేషన్ కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శిబిరానికి వచ్చిన వారు సంతృప్తి పడేవిధంగా నాణ్యతతో కూడిన పరీక్షలు చేసి ఖచ్చితత్వంతో కూడిన ప్రమాణాలతో కంటి అద్దాలు ఇవ్వాలన్నారు. ఆన్లైన్ డేటా నమోదు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే అధికారులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల, విశ్వవిద్యాలయాల స్థాయిలో పాఠ్యాంశాలు

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్.లింబాద్రి



నవతెలంగాణ-కాప్రా

మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా కళాశాల, విశ్వవిద్యాలయాల స్థాయిలో పాఠ్యాంశాలను ప్రవేశపెట్టబోతున్నట్టు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. శనివారం చర్లపల్లి పారిశ్రామికవాడ లోని సిఐఎ భవన్ లో ధర్మసేవా సంస్థ ఆధ్వర్యంలో యువత సాధికారత పై నిర్వహించిన కర్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత ప్రధానంగా సైబర్ నేరాల, మాదకద్రవ్యాల వ్యసన సమస్యలు ఎదుర్కొంటున్నట్టు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ పై చట్టపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. యువతను, విద్యార్థులను చైతన్య పరిచేందుకు ధర్మసేవా సంస్థ, పోలీస్, న్యాయ సేవాధికర సంస్థలతో కలిసి ఉన్నత విద్యా మండలి పని చేస్తుందని తెలిపారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లో కంటే హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల మాఫియా ఉనికి చాలా వరకు తగ్గిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చైతన్యవంతులైన కలసికట్టుగా మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేయాన్నారు. సిఐఎ అధ్యక్షులు గోవిందరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యశలలో ధీర కార్యక్రమంలో భాగంగా యువత సాధికారత కోసం చెపట్టబోతున్న కార్యకలాపాలను ధర్మసేవ సంస్థ వ్యవస్థాపకులు జె.నిశాంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ధీర వాలింటీర్లు రమణి, వికాస్ భారత్, మనిందర్, అంకిత, జైనిక్, నేచర్ లైఫ్ స్టైల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ధీన దయాళ్ నగర్‌లో మెగా మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-నేరెడ్‌మెట్

వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ధీన దయాళ్ నగర్‌లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కాంప్యను మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు ప్రారంభించారు. రోటరీ గ్లోబల్ విజార్డ్స్, మల్లారెడ్డి హాస్పిటల్ వారి ద్వారా డెంటల్, కార్డియో, జనరల్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఎన్‌జీఓ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 200 మందికి పైగా సేవలను ఉపయోగించుకున్నారు. రోటరీ క్లబ్ సభ్యులు ఫణి, మాలిని, గంట శ్రీవర్ధన్, సురేన్, అనిల్, సుకన్య, సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్, బీజేపీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ సదానంద గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు వడ్డీ సుబ్బారావు, జీకే హనుమంత రావు, గోపు రమణారెడ్డి, ఉమామహేశ్వరి, నర్సింగ రావు, జిల్లా నాయకులు సర్వేశ్ యాదవ్, జ్యోతిర్మయి, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, రాష్ట్ర నాయకులు రవి యాదవ్, గోపాలకృష్ణ, మణిరత్నం, డివిజన్ నాయకులు సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్, సోమనాథ చారి, గోపాల్, జహంగీర్, నరేంద్ర, సురేష్, కాలనీ వాసులు ఆచారి, ఉపేందర్, సారిక, తదితరులు పాల్గొన్నారు.



క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బేగంపేట్

సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు అన్ని అంశాల్లో అవగాహన కల్పిస్తున్నామని ఈస్ట్ మారెడ్‌పల్లి శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ అన్నారు. నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టు (క్యాట్) పరీక్షల్లో ఈస్ట్ మారేడపల్లి శ్రీచై తన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. శనివారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో క్యాట్ లెవల్ 2 పరీక్షల్లో పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు బహుమతులు, అవార్డు మెడల్స్ గెలుపొందారు. 32 మంది విద్యార్థుల్లో ముగ్గురికి రూ.వెయ్యి నగదు బహుమతి, మెడల్స్, మిగతా 29 మందికి మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. సీ బ్యాచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినందుకు పాఠశాల ప్రిన్సిపాల్, హరికృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఏజీఎం కృష్ణ అకాడమీ కో-ఆర్డినేటర్ రవి, ఎగ్జిక్యూటివ్ డీన్ పుల్లారావు, జోనల్ డీన్ ప్రవీణ్‌కుమార్, అకాడమిక్ డీన్ భిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ భబితరావు, సీబ్యాచ్ ఇన్‌చార్జి స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-నేరెడ్‌మెట్

గ్రామీణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయనీ, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి పథకాల పని తీరు విశ్లేషణ గురించి పరిశోధకులను అడిగి తెలుసుకున్నామన్నారు. పరిశోధకుడు రీసెర్చ్ లో ఎంపిరికల్ స్టడీ చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్.రమేష్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ జాతీయ సదస్సుకు సహకారం అందించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో 75 మంది తమ రీసెర్చ్ పేపర్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.వెంకటరమణ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.రాములు, కో-కన్వీనర్‌గా వ్యవహరించిన డాక్టర్ చంద్రయ్య, డాక్టర్ పి.రవీందర్, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈ బ్రిజేష్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సంగీ రమేష్, డాక్టర్ ఎ.రచన, డాక్టర్ జగన్, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కమలానగర్‌లో కామ్రేడ్ లెనిన్ వర్ధంతి సభ



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు కమలానగర్లో సోవియట్ యూనియన్ నిర్మాణానికి దోహదపడి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహోన్నత నాయకుడు కామ్రేడ్ విఐ లెనిన్ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభ సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ కుటుంబం పోరాట స్ఫూర్తి కలిగిందన్నారు. ఆనాటి జార్ చక్రవర్తి వ్యతిరేకంగా పోరాటం చేసి తండ్రిని నిర్బంధానికి గురై, అన్న అలెగ్జాండర్ ఉరి తీయబడ్డారని చెప్పారు. ఆయన విద్యాభ్యాసం కూడా జరగకుండా జార్ ప్రభుత్వం అడ్డగించిందని చెప్పారు. ప్రవాసంలో ఉండి జారు ప్రభుత్వం దురాగతాలను ఎండగడుతూ పోరాడారన్నారు. మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వం విస్తారమైన సోవియట్ యూనియన్ నిర్మాణానికి కృషి చేశారన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలకు అదొక దిక్సూచిగా మారిందన్నారు. కామ్రేడ్ లెనిన్ ప్రపంచ దేశాలకు విప్లవ పోరాటాల మార్గదర్శకంగా నిలిచారన్నారు. వారు చూపిన బాటలో ప్రజలు నడవాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక ప్రయోజనాల కోసం లెనిన్ చేసిన కృషి మరువలేనిదన్నారు. భవిష్యత్తులో వారి స్ఫూర్తిని తీసుకొని భారతదేశ విప్లవం కోసం కృషి చేయాలని చెప్పారు. పార్టీ జిల్లా ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ లెనిన్ నిర్మాణం విధానం ఆచరణీయమని చెప్పారు. రేపు రవీంద్ర భారతిలో జరిగే చేగువేరా కుమార్తె, మనవరాలు రాక సందర్భంగా జరుగు సభకు అందరూ కుటుంబ సమేతంగా రావాలని కోరారు. అనంతరం లెనిన్ ఫోటోకు సభికులందరూ పూలు అర్పించి నివాళి అర్పించారు. సభలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, సంతోష్, శ్రీమన్నారాయణ, పి.బి చారి, వెంకటేష్, బంగారు నర్సింగ్ రావు, ఉనికిష్టన్, శోభ, గౌసియా, వెంకటరమణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం అనుబంధ సంస్థ టీఆర్ఎస్‌కేవీ ట్యాక్సీ సెక్టార్ నూతన సంవత్సర - 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో టాక్సీ సెక్టార్ యూనియన్ అధ్యక్షుడు నాగేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఫాహీముద్దిన్, జనరల్ సెక్రెటరీ రాజు యాదవ్, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

కేసీఆర్ కిట్లు అందజేత



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్‌లోని పీహెచ్‌సీలో మల్లాపూర్ లోని వస్తం మైసమ్మ, కె.లక్ష్మిలకు కేసీఆర్ కిట్‌ని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, స్థానిక పీహెచ్‌సీ ఇన్‌చార్జి మాధవితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ కిట్ గర్భిణులకు, కొత్త శిశువుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడం ద్వారా గర్భం సంక్లిష్టతలను నిర్వహించడంలో సహాయపడుతుందన్నారు. కేసీఆర్ కిట్ ప్రధాన లక్ష్యం శిశు మరణాల రేటును తగ్గించడం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పద్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ముత్యాలు, పీఆర్ ప్రవీణ్, రమేష్, శ్రవణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

నష్టం జరగకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో మధ్యలో నుంచి రోడ్డు కన్వెన్షన్ పనుల్లో భాగంగా తమ ఇండ్లు పోతున్నాయనీ, మాకు నష్టం జరగకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమకు న్యాయం చేయాలని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని కోరగా ఆయన శనివారం కాప్రా మునిపల్ కమిషన్‌ని కలిసి వారికి న్యాయం చేయాలని కోరారు. మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్, బాలాజీ వర్మ నగర వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కె.కేశవ రెడ్డి, బాలకృష్ణ, రామచారి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

21వ డివిజన్‌ను హరిత వనంగా మారుస్తా



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని డివిజన్లను అభివృద్ధి చేసి హరిత డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. శనివారం కార్పొరేషన్ లోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో అంతర్గత డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులు ఉద్యమంలా సాగుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులు గరుడ వేగంతో సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు భూమా విజయపాలు, గండి నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న బాబ్రాజ్, జవహర్ నగర్ ఎస్సీసెల్ అధ్యక్షుడు ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు జక్కుల భాస్కర్, నాయకులు నగేష్, చందు, గణేష్, కృష్ణ, శ్రీనివాస్, ముకుందం, రాంచందర్, కుమార్, రాంనర్సయ్య, శ్రీనివాస్, రాజమౌళి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ముగిసిన 'మేరు యూనివర్సిటీ' ఫెయిర్

- 6 దేశాల నుంచి 400పైగా విద్యార్థుల భాగస్వామ్యం
- సందడిగా విశ్వవిద్యాలయాల స్టాల్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేరు యూనివర్సిటీ ఫెయిర్ మేరు ఇంటర్నేషనల్ స్కూల్, మియాపూర్‌లో శనివారం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 50కి పైగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులను తీసుకురావడానికి పాఠశాలలో కెరీర్ కౌన్సెలింగ్ సెల్ ఈ ఫెయిర్‌ను నిర్వహించింది. వారంతా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందుబాటులో ఉన్న కోర్సులు వారు ఎంచుకునే కెరీర్ ఎంపికల గురించి మార్గనిర్దేశం చేశారు. పిల్లలు ఉత్సాహంగా ఒక స్టాల్ నుంచి మరో స్టాల్‌కి వెళ్లి బ్రోచర్‌లను సేకరించి, మన దేశం నుంచి అశోక విశ్వవిద్యాలయం, క్రైస్ట్ విశ్వవిద్యాలయం, మణిపాల్ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడుతూ మేరు యూనివర్శిటీ ఫెయిర్‌లోని విశ్వవిద్యాలయ స్టాళ్లు సందడిగా మారాయి. వివిధ దేశాల నుంచి జేవియర్ విశ్వవిద్యాలయం, జేమ్స్ కుక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయం ఉన్నాయి. సైన్స్, మ్యాథ్, ఇంజినీరింగ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, డిజైన్, హ్యుమానిటీస్ తదితర విభాగాల్లో అన్వేషించడానికి అనేక కోర్సులు ఉన్నాయని యూనివర్సిటీ ప్రతినిధులు పిల్లలకు అవగాహన కల్పించారు. స్కూల్ హెడ్ బిజు బేబీ మాట్లాడుతూ "భారతదేశం, విదేశాల నుంచి 60కి పైగా విశ్వవిద్యాలయాలు మేరు పాఠశాలను సందర్శించడం ఒక ముఖ్యమైన సందర్భం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొత్త అభివృద్ధి చెందుతున్న రంగాలు, కొత్త కోర్సుల గురించి లోతైన అంతర్దృష్టితో కెరీర్ చర్చల నుంచి ప్రయోజనం పొందారు. స్కాలర్‌షిప్‌లను ఎలా పొందాలనే దానిపై విద్యార్థులకు ఇన్‌పుట్‌లు కూడా అందించబడ్డాయి" అని తెలిపారు. ప్రిన్సిపాల్ సత్యకి బెనర్జీ మాట్లాడుతూ మేరు యూనివర్సిటీ ఫెయిర్ చాలా ముఖ్యమైన ఈవెంట్‌లలో ఒకటి అన్నారు. ప్రతి ఏడాదీ మరింత పెద్దదిగా పెరుగుతుందన్నారు. మంచి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందడం ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి తమ పాఠశాల ప్రయత్నాల్లో ఇది ఒక భాగం అన్నారు. మరింత సరైన ఉద్యోగాలను పొందడం, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరుడిగా జీవితాన్ని గడపడం ముఖ్యం అన్నారు.

'ఆహా' అధ్యక్షులుగా డాక్టర్ మార్త రమేశ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆహ అధ్యక్షులుగా డాక్టర్ మార్త రమేశ్ ఎన్నికయ్యారు. శనివారం గాంధీ హాస్పిటల్ అలుమ్నీ ఎడ్యుకేషన్ సెంటర్‌లో హెల్త్ అకార్డ్ 2023 సెమినార్ తర్వాత జరిగిన అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ తరపున జరిగిన ఎన్నికల్లో నిమ్స్ హాస్పిటల్, రాష్ట్ర ప్రభుత్వ అనుసంధానకర్త డాక్టర్ మార్త రమేష్ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ ప్రెసిడెంటుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్త రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి తనవంతుగా ఎక్కువ సమయం కేటాయించి శాయశక్తులా అసోసియేషన్ లక్ష్యాలను సాధించేందుకు సీనియర్ల సహాయ సహకారాలతో పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మార్త రమేష్, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఇలా..

ప్రెసిడెంట్‌గా డాక్టర్ మార్త రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ మసూద్, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ నరేందర్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ శ్రీనివాస్ రావు, ట్రెజరర్‌గా విజయారెడ్డి ఎన్నికయ్యారు. చీఫ్ ప్యాట్రన్‌గా డాక్టర్ పి.సత్యనారాయణ, అడ్వైజర్‌గా డాక్టర్ టి.దయాకర్, డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డాక్టర్ కె.టి.రెడ్డి, తదితరులు ఎన్నికయ్యారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

- సీసీ రోడ్డు, బాక్స్‌డ్రైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరెడ్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌లో రూ.70 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ సెంట్ ఆన్స్ స్కూల్ దగ్గర రూ.45 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నిరంతరం అన్ని డివిజన్‌లలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వారి అవసరాలకనుగుణంగా సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమాలలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, మహేష్, ఏఈ మధురిమ, బీఆర్ఎస్ మల్కాజిగిరి అధికార ప్రతినిధి సతీష్ కుమార్, సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, నాయకులు ఆమినుద్దీన్, రామూ యాదవ్, డివిజన్ అధ్యక్షులు సత్తయ్య, సత్యమూర్తి, బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ నాయుడు, పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : HAYATH NAGAR, RANGA REDDY DISTRICT.
O.S.NO. 945 OF 2022

Between:-
ANKITA RAVI & OTHERS
...Plaintiff Nos.1 to 3
And
1.THE TAHSILDAR,
Abdullapurmet, Ranga Reddy District.
2.All concerned
...Defendants

NOTICE

Please take notice that the above suit filed against you before this Hon'ble Court Vide O.S.No. 945 of 2022. The above suit is posted on 6-02-2023 for your appearance make it convenient to appear on the said date at 10.30 A.M. either in person or through your counsel failing which the matter will be decided in your absence.

SCHEDULE OF PROPERTY

All that Open land of Plot bearing No. No.231, admeasuring 333 sq. yards or 278.42 Sq. Mtrs., In Sy.No. 568, 569 and 576, situated at PEDDA AMBERPET VILLAGE, Hayath Nagar Taluk, Presently in Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by:
North : Plot No.232, South : Plot No.230, East : Plot No.220, West : 30 Feet Road

// By Order of the Court //
M.PRABHAKAR
Advocate
H.No.4-9-592/6, Vinayak Nagar Colony, Hayath Nagar, Ranga Reddy District-501505. Cell:9848884442

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.NO.2114 OF 2002

BETWEEN:
John. K. Jacob and another
... Petitioners
AND
1) The Dy. Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District
2) All concerned
... Respondents

To
All Concerned

Whereas the Petitioners hereinabove have filed the above said suit seeking declaration of legal heirs of deceased C.J. JOHN, S/o. late A.K. Jacob, who died on 09.07.2006, in respect of Suit Schedule Property i.e. residential H.No.24-91, on Plot No.14, admeasuring 315.00 Sq.yards equivalent to 252.50 Sq.Mtrs., with a built-up area of 2820 Sq.Feet comprising in Ground, First & Second Floors, situated at Anand Bagh, covered under Block No.24 of Malkajgiri Municipal Circle, within the limits of Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District and bounded on north by : 100' Wide Road; South by : Neighbour's Land; East by: Plot No.30; West by : Plot No.13. Anyone having any claim or objection has to appear either in person or through pleader with defense if any on 27th January, 2023 at 10:30 am before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

Sd/-
(BY ORDER OF THE HON'BLE COURT)
(T. VEERENDERA KUMAR)
Advocate
201, Adtya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad.
Mobile : 9989044802

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM IV ADDITIONAL METRO POLITAN MAGISTRATE UPPAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B. Nagar
O. S. No. 30 OF 2023

Between:
1. Sri. KademMukesh,
2. Sri KademLaxman
3. Kum. KademVishali ...Petitioners
AND
1.The Tehsildar
2. All Concerned ...Respondents

PUBLIC NOTICE

Please take notice that the above named plaintiffs have filed the above Suit for Declaration that to declare the Plaintiffs as only surviving legal heirs of their deceased parents Late Sri. KademSathaiah and Late Smt Kadem Devamma, who died intestate on 12.06.2021 and 02.11.2019 and seeking to declare that the Plaintiffs are the absolute owners and possessors of the suit schedule property bearing H No: 5-11-95, admeasuring 133.33sq yds, Plot No: 159B in Sy No: 42/1 situated at Venkateswara Nagar, Uppal Mandal, Medchal-Malkajgiri District and the matter is posted on 13.03.2023 for your appearance.Further, if any of the general public has got any objection, have to appear before the Hon'ble Court on 13.03.2023 at 10.30 AM either in person or through Advocate, otherwise the matter will be decided in your absence based on the material available on record.

SCHEDULE OF PROPERTY

All that house bearing Plot No. 159/B to an extent of 133.3 Sq.Yds in Sy No. 42/1, situated at Meerpet Village, Hyderabad East, Uppal and bounded by (under Block No.5),
NORTH : 20 FEET WIDE ROAD
SOUTH : PLOT NO. 152
EAST : PLOT NO. 159-A
WEST : PLOT NO.158
Place: Hyderabad
Date: 20/01/2023

Sd/-
M/s.**VENU CHEGGAM**
Advocate
Office Address: M.No:2-2-1167/8, Tilak Nagar Road, New Nallakunta, Hyderabad - 500044.
Ph.No. 9392498819

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL - MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S. No. 949 OF 2022

BETWEEN:-
1) Masapeta Jyothi W/o Late M.Krishna Reddy Age 44 Year .Occ Household 2) Masapeta Santosh Reddy S/o Late M.Krishna Reddy Age 25 Year. Occ Employee 3) Masapeta Kranthik Reddy S/o Late M.Krishna Reddy Age 23 Year Occ Employee All R/o H no9-77/I/4 Plot no 4. Road no. S V Nagar Nagaram (V). Keesara Mandal.Medchal-Malkajgiri .Dist
.....Plaintiff
AND
The Tahsildar Kapra Mandal. Medchal-Malkajgiri .Dist
.....Defendants

To
1. All Concerned
.....Defendant No.2

Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of Late M.Krishna Reddy and the same is posted on 09-02-2023, if any person/s having any objections / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court//
T. NARSIMHA REDDY
G.NAVEEN KUMAR
ADVOCATES
H.No.1-7-99/A, "Arunodaya", Beside Sony Centre, Kamalanagar, ECIL post, Hyderabad - 500062.
Cell: 9393932623

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో వాది ఏ ముస్తఫా కాలనీలో జరుగనున్న ప్రీమియర్ క్రికెట్ లీగ్‌కు మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని శనివారం వారి నివాసంలో కలిసి టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి జల్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ అబ్దుల్, సౌద్ అవల్గి ఆహ్వానం పత్రికను అందచేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ జహంగీర్, మున్సిపాలిటీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్, మున్సిపాలిటీ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ సలేహు బావాజీర్ తదితరులు ఉన్నారు.

ఆర్కే పురంలో అన్నదానం

నవతెలంగాణ-సరూర్‌నగర్

ఆర్కేపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్‌లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డీసీ కృష్ణయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు కొత్త రవి, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాల శ్యామ్, ఎర్రం శ్రీనివాస్, రవి, చంద్రశేఖర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



పన్నుల వసూళ్లలో పారదర్శకత ఉండాలి

- మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు రావొద్దు
- సిబ్బంది సమీక్షా సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

స్థానిక సంస్థలైన కార్పొరేషన్లు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు నిరంతరం కల్పించాలంటే అవసరమైన మేరకు ప్రజల నుండి పారదర్శకంగా పన్నుల వసూళ్లు చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారంనాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ విభాగాల (రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అకౌంట్స్, శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షన్) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన, మెరుగైన సేవలు, మౌలిక సదుపాయాల కల్పన అందించాలనే ఉద్దేశంతో నగరాలు, పట్టణాల్లోని ఇంటి, ప్లాట్ల పూర్తి సమాచారాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జియో ట్యాగింగ్ చేసి డిజిటలైజ్ చేసే ప్రక్రియే "భువన్ సర్వే". దీని ద్వారా పట్టణ ప్రాంతాల్లోని అన్ని భవనాల సమాచారాన్ని మొబైల్ ఫోన్లలో బంధించి.. ఆయా భవంతుల నుంచి ఏ శ్లాబ్ కింద ఎంత పన్ను వసూలు చేయాలనేది నిర్ణయించడం జరుగుతుంది. ఆస్తి పన్ను మదింపులో శాస్త్రీయత పాటించకపోవడం, గృహ, వాణిజ్య కేటగిరీల నిర్ధారణలో హేతుబద్ధీకరణ లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతోపాటు ప్రభుత్వ రికార్డుల్లో రెసిడెన్షియల్ ప్రాపర్టీగా కొనసాగుతూ.. కమర్షియల్‌గా మారిన పాత పద్ధతుల్లోనే పన్నులు వసూలు చేస్తుండటం కూడా రాబడిలో తేడా రావడానికి దారితీస్తోందన్నారు. కొందరు లేనిపోని అపోహలు ప్రజల్లో సృష్టిస్తు గందరగోళానికి గురిచేస్తున్నారని, కావున ఇట్టి అంశాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఆస్తి పన్ను చెల్లించే విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి సంబంధిత అధికారులతో సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) ఇప్పటికే తీసిన ఉపగ్రహ ఛాయచిత్రాల సహకారంతో భవనాల సమాచారాన్ని డిజిటలైజ్ ప్రక్రియ జరుగుతుందని ఈ క్రమంలో ఆ భవనం ఏ కేటగిరీలో ఉంది? ప్రస్తుతం ఏ కేటగిరీలోకి వస్తోంది.. భవనంలో జరుగుతున్న వాణిజ్య కార్యకలాపాలు, నల్లా, విద్యుత్ కనెక్షన్లు, జీఎస్టీ, ట్రేడ్ లైసెన్సు కలిగి ఉన్నారా.. అనే పూర్తి సమాచారాన్ని సేకరించి ఇందులో పొందుపరచడం జరుగుతుంది. తద్వారా ప్రజలకు పారదర్శక పాలన అందించడంతోపాటు మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు కల్పించడంలో దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ జానకి, సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న వినూత్న ఎడ్యుఫేర్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ అమ్మసాని వెంకటరెడ్డి నగర్‌లోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో వినూత్న పేరుతో ఏర్పాటు చేసిన ఎడ్యుఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సీసీఎంబి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఆవిష్కరణలు రూపుదిద్దే ప్రేరణ కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం స్కూల్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. అకాడమిక్ కోఆర్డినేటడ్ జి.సునీత మాట్లాడుతూ.. విద్యార్థులలోని వివిధ నైపుణ్యాలకు పదును పెట్టేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళిని, వైస్ ప్రిన్సిపాల్ నీలిమా దేవితోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పేదవాడికి ధరణి శాపంగా మారింది : ఎంపీపీ



నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పేద ప్రజలకు శాపంగా మారిందని సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మండల ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి వల్ల పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఎమ్మార్వో విజయలక్ష్మితో చర్చించారు అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి తెచ్చిన తర్వాత ఉన్నోడికి వరంగా, లేనోడికి శాపంగా మారిందని ఇప్పటికీ పేద ప్రజలు మండల ఆఫీసులో చుట్టూ కలెక్టర్ ఆఫీస్‌ల చుట్టూ తిరిగి తమ ప్రాణాలు పోగొట్టుకున్నా ఎవరూ స్పందించడంలేదని, ధరణి అనేది కొంతమంది అవినీతి అధికారులకు, నాయకులకు వ్యాపారంగా మారిందని, కోట్ల రూపాయలు చేతులు మారుతున్ననాయని విమర్శించారు. మేడ్చల్ జిల్లాలో పేద ప్రజలు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదు మోటేషన్ సక్సేషన్ పేరిట మీ సేవలో కట్టిన డబ్బులు వేల కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడంలేదు. మీ సేవలో పేద ప్రజలు తమ కుటుంబ సభ్యులు చనిపోయిన వారి నుండి వారి పిల్లలకు పేర్లు రావాలంటే ఐదు ఆరుసార్లు వేల రూపాయలు కట్టినా పనులు కావడంలేదు. మాదారం గ్రామంలో 225 సర్వే నెంబర్లలో భూములు కోల్పోయిన దళిత బాధితులకు అందరికీ న్యాయం జరగకపోవడం, ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉంటే ధరణిలో అప్లై చేసి ఒకరే ఎక్కించుకోవడం, మిగిలిన ముగ్గురు కొడుకులకి అన్యాయం జరుగుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ధరణి వల్ల చాలా సమస్యలు వస్తున్నాయని, వెంటనే ధరణి సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున రైతులతో కలిసి ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

టూరిజం చైర్మెన్ ఉప్పలశ్రీనివాస గుప్తా



నవతెలంగాణ-నాగోల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. శనివారం నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల వి సౌండ్ స్పోర్ట్స్ అకాడమీలో ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఫ్రెండ్స్ కప్ 2023 ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలను నిర్మిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను కూడా కల్పిస్తున్నారని అన్నారు. నిర్వాకులు ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తను శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలోని క్రీడాకారులు ఈ టోర్నమెంటులో ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, వెంకట్రావు, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ పద్మ ఐలయ్య యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ జెనిగా పద్మ ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ 2వ డివిజన్‌లో ప్రారంభమైన కంటి వెలుగు పరీక్షలు 2వ రోజు కార్పొరేటర్ పద్మ ఐలయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్షలు చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్య లేకుండా కమిషనర్ ఆదేశంలో జనరేటర్ ఏర్పాటు చేసి కరెంటు సమస్య లేకుండా కంటి వెలుగు కార్యక్రమం సురక్షితంగా సాగిస్తున్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత
- 'ప్రభుత్వ భూమికి రెక్కలొచ్చినయ్' కథనానికి కదిలిన రెవెన్యూ యంత్రంగం
- నిర్మాణాలు కూల్చివేసిన మేడిపల్లి రెవెన్యూ సిబ్బంది



నవతెలంగాణ-బోడుప్పల్

"ప్రభుత్వ భూమికి రెక్కలొచ్చినయ్" అనే శీర్షికతో జనవరి 17న నవతెలంగాణలో వచ్చిన కథనానికి మేడిపల్లి రెవెన్యూ అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. కథనం ప్రచురితం అయిన రోజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి స్థాయిలో నివేదిక అడగడంతో నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు సదరు భూమి ప్రభుత్వ భూమేనని, అందులో చేపట్టిన నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలేనని సదరు నిర్మాణాలను శనివారం నాడు మేడిపల్లి తహసీల్దారు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను దళారుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా నిర్మాణాలు చేపడితే భూ కబ్జా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదం



నవతెలంగాణ - హస్తినాపురం

విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పరీక్షపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని, పరీక్షా పే చర్చ ద్వారా విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్ణయం ఎంతో సాహసోపేతమైనదని వారు అభివర్ణించారు. అనంతరం పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లీలారాణి, మాజీ కౌన్సిలర్ అంజన్ కుమార్ గౌడ్, మహిళా అర్బన్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.

21న వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్నే కిరణ్ కుమార్ మరియు డానియల్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్-2023 ఈనెల తేదీ 21 నుంచి 22 వరకు ఛత్రపతి శివాజీ స్టేడియం (నాగార్జున గ్రౌండ్), నాగార్జున హై స్కూల్ దగ్గర, ఎన్జీవో కాలనీ, వనస్థలిపురం నందు నిర్వహించబడును. ఆసక్తి గల క్రీడాకారులు తమ టీమ్స్‌ను రిజిస్టర్ చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9347579545 (విజయ్), క్రిష్ణమోహన్‌రెడ్డి, 7995883724, అశోక్ రెడ్డి, 8639107715, సాయి 9542841615, హరినాథ్‌రెడ్డి, 9912579977 గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయబడును.

గంజాయి విక్రయిస్తున్న విద్యార్థులు అరెస్ట్

నవతెలంగాణ-హయత్‌నగర్

తమ పిల్లలను చదివించి ఉన్నత స్థాయిలో ఉంచాలని తల్లిదండ్రులు హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నా, వారు వారి ఖర్చులకు డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి విక్రయాలు చేస్తూ అధిక డబ్బులు సంపాదించాలని భావించి విద్యార్థులు గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ఘటన చోటుచేసుకుంది. ఇన్స్‌పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బైరామాల్‌గూడకు చెందిన కాసాని శ్రీకర్‌రెడ్డి స్వస్థలం కరీంనగర్ జిల్లా. వనస్థలిపురం ద్వారకామయి కాలనీకి చెందిన అలరామ బాలసింహ, ఇతని స్వస్థలం తెనాలి. వనస్థలిపురంకు చెందిన ఎల్లంకి శివకుమార్ అలియాస్ శివసాయి, ఇతని స్వస్థలం చౌటుప్పల్. మల్కాపూర్, సరూర్‌నగర్ హుడా సాయినగర్ కాలనీకి చెందిన చిట్టిపోలు ఉదిత్, సరూర్‌నగర్‌కు చెందిన బోయిన్‌పల్లి కృష్ణ, సాయివర్షిత్ అలియాస్ హర్షిత్. వారితోపాటు మరో మైనర్ బాలుడు వున్నారు. మైనర్ బాలుడు, అలారామ బాల సింహలు రూమ్‌మేట్స్ వారి నుండి బోయిన్‌పల్లి కృష్ణ సాయి వర్షిత్ అలియాస్ హర్షిత్‌లకు అధిక ధరకు 60 ప్యాకెట్స్ విక్రయాలు చేయడానికి బైరామల్ వద్ద ఉన్న సౌభాగ్యనగర్ కాలనీ వద్ద అనుమానస్పదంద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1.5 కేజీ గంజాయి పాకెట్స్, 2వాహనాలు, 13,450 నగదు, 6ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

భూదాన్ భూములను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూదాన్ భూములను కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాలరెడ్డిలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని వివిధ గ్రామాల రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, వీటిపై ఎమ్మెల్యే కిషన్ రెడ్డి దృష్టి పెట్టి ప్రభుత్వ భూములను కాపాడి, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం భూదాన్ భూములను కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే ప్రభుత్వ భూములను కాపాడడానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఎఐటీయూసీ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాలచారి, సర్వోదయం మండలి జిల్లా కన్వీనర్ పడసనబోయిన సైదులు తదితరులు ఉన్నారు.



క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లు అందజేత

నవతెలంగాణ-సరూర్‌నగర్

ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్‌నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ రోగులకు అందచేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కోశాధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులతో పాటు పౌష్టికాహారం తీసుకొన్నట్లయితే వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. టీబీ నివారణకు స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓ ఆర్గనైజేషన్స్, ప్రైవేట్ రంగ సంస్థలు కృషి చేయాలి అని, వ్యాధి బాధితులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.అర్చన, డా.కిరణ్ కుమార్, సూపర్‌వైజర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.



నేడు ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనప్రియ మహనగర్‌లో ఐద్వా మహిళా సంఘం, ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఐద్వా నాయ కురాలు మస్తాన్ బీ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పిల్లలకు డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, ఉపన్యాస పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు ఇందిర, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి రాజ్‌కుమార్, రంగారెడ్డి జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు సాయిబాబు పాల్గొంటారని తెలిపారు.

కళాకారుడు బిరుదుచందర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇండియన్ జర్నలిస్టు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి ఓ దిన పత్రిక జర్నలిస్టు, కళాకారుడు బిరుదుచందర్‌ను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం, గిరికొత్తపల్లి మారుమూల గ్రామంలో జన్మించిన బిరుదుచందర్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పోషించిన ఉ్యమకారులుగా, అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గతంలో అంబేడ్కర్ అవార్డు గ్రహీతగా ఉండి, రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అందుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బిల్లం మహేందర్, నాయకులు మొగుళ్ళ కృష్ణ, పవన్, డి.భాస్కర్, రాజు, కురుమూర్తి, శేఖర్ ఉన్నారు.

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ని రాష్ట్ర రవాణాశాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డీటీసీ) కె.పాపారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జి.సురేష్ రెడ్డి, ఎంవీఐ వివేకనందరెడ్డి పాల్గొన్నారు.

నాగార్జున విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సినీ హీరో కార్తికేయ సందడి



నవతెలంగాణ-హస్తినాపురం

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసినప్పుడే ఎవరైనా ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని సినీ హీరో కార్తికేయ అన్నారు. బి.ఎన్‌రెడ్డి నగర్ పరిధిలో గల బి.డి. గార్డెన్‌లో శనివారం నిర్వహించిన నాగార్జున మోడల్ స్కూల్ 28వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల అభిరుచిని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే పిల్లలు తమకు నచ్చిన రంగంలో విజయం సాధిస్తారని కార్తికేయ పేర్కొన్నారు. నాగార్జున విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ బోధనలో విషయ పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో నెగ్గి ఐఐటి మరియు మెడిసిన్ సీట్లను సాధించారని, ఏడాది పదవ తరగతి పరీక్షలలో జీపీఏ 10 పాయింట్లు సాధించిన 26 మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల బహుమానం మరియు మెమొంటో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ జి.రజనీ, విఠల్‌రెడ్డి, డైరెక్టర్ లోహితా కార్తికేయరెడ్డి, సీ.ఏ.ఓ ఎ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి పద్మావతి వెంకటరెడ్డి, అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం కోసం పరిశీలన

- వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు సురక్షితంగా ఉండే విధంగా ప్రణాళికలు
- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని విజయవాడ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా ఆర్అండ్‌బీ నేషనల్ హైవే అభివృద్ధి శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు వివిధ కాలనీవాసులతో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సందర్శించారు. గణేష్ నగర్ కాలనీ మొదలుకొని ఆగమయ్య నగర్ వరకు స్టార్మ్ వాటర్ డ్రెన్‌ను నిర్మాణం కొరకు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో గణేష్ నగర్, సాయినాథ్ కాలనీ, మల్లికార్జున నగర్ మొత్తం జలమయం అవుతాయని, దీని వలన కాలనీవాసుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికై స్టార్మ్ వాటర్ డ్రెన్‌ను నిర్మించాలని సూచనలు చేసి, రెండు శాఖల అధికారుల సమన్వయంతో జఠిలమైన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ నేషనల్ హైవే శాఖ అధికారులు ఏఈ శరత్‌చంద్ర, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ శాఖ ఏఈ స్వప్న, సీతారామ్, వివిధ కాలనీవాసులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-సరూర్‌నగర్

సరూర్‌నగర్ పట్టణంలోని బంగారు మైసమ్మ కాశీ వైద్యనాదీశ్వర స్వామి దేవాలయంలో గత ఎనిమిది నెలలుగా ప్రతిరోజు దేవాలయం వద్ద 300 మందికి పైగా అన్నదానం చేస్తున్నట్లు బంగారు మైసమ్మ దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్ (బాలన్న), ఆకుల అరవింద్ కుమార్‌లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించి శనివారానికి 264వ రోజు సందర్భంగా దేవాలయం వద్ద సరూర్‌నగర్ గోల్డెన్ వాకర్స్ టీం సభ్యులు అమావాస్య సందర్భంగా ఆరు వందల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ 3 సంవత్సరాల క్రితం శిథిలావస్థలో ఉన్న దేవాలయాన్ని భక్తుల సహకారంతో బంగారు మైసమ్మ తో పాటు వైద్యనాదేశ్వరుడు, ఆగస్టు ఈశ్వరుడు (శివలింగాలు) ధన్వంతరి నారాయణడు. సుబ్రమణ్య స్వామి ఆంజనేయస్వామి నవగ్రహాలు గణపతి విగ్రహాలను నెలకొల్పామని తెలిపారు. వందలాది మంది భక్తులు ప్రతి నిత్యం భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారని, నిత్యం దేవాలయంలో మహిళా బృందం పారాయణంతోపాటు పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి అమావాస్య రోజున 600మందికి పైగా అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న గోల్డెన్ వాకర్స్ టీం (సరూర్‌నగర్) సభ్యులు నాగేష్ గుప్తా, ఎన్టీఆర్ కృష్ణ, అంజయ్య గుప్తా, ప్రభాకర్ గుప్తా, లక్ష్మీనారాయణ, మూర్తి, దేవాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలిపారు.



కళలకు వయస్సుతో నిమిత్తం లేదు



నవతెలంగాణ-కల్చరల్

కళలకు వయస్సుతో నిమిత్తంలేదని, మనసు ప్రధానమని తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై ప్రేమ ఆర్ట్స్ అసోసి యేషన్ 40వ వార్షిక వేడుకలు, శృతిలయ మ్యూజిక్ ఇన్‌స్టిట్యూట్ 12వ వార్షికోత్సవం జరిగాయి. వృద్ధ కళాకారులు హిందీ తెలుగు సినిమా పాటలు కథక్ నృత్యంతోను వేదికను సందడి చేశారు. ముఖ్యఅతిథిగా ఆచార్య సత్యనారాయణ పాల్గొని వివిధ రంగాల్లోని ప్రతిభావంతులను సత్కరిం చారు. నేతాజీ స్వాగతం పలికిన సభలో గాయని కామేశ్వరి, ఎస్.కె.బాబు, బ్రహ్మ నందం, డేనియల్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం

నవతెలంగాణ-ఘట్‌కేసర్



ప్రజలకు సేవ చేసేందుకు శ్రీ రాజమాత ఫౌండేషన్ ఏర్పడిందని ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు ఉదయ్ రెడ్డి అన్నా రు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధి, అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో ఎన్ఆర్ ఐ సాయి జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం శ్రీ రాజమాత ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు, పేద ప్రజలకు ఉచితంగా దుప్పట్లు, చీరలు, టవల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి శ్రీ రాజమాత ఫౌండేషన్ ద్వారా ప్రజాసేవ కొనసాగిస్తున్నామని, గతంలో వికలాంగుల కాలనీలో వితంతు మహిళలకు కుట్టుమిషన్లు, పేద విద్యార్థికి ఫీజు కట్టామని, అలాగే పేద ప్రజలకు వారానికి నాలుగు రోజులు అన్నదాన కార్యక్రమం జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన ఎన్నారై సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధక్షుడు మనోజ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు వేణు, నరేష్, ప్రీతి, శృతి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేడీకి టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన డైరీని హైదరాబాద్ స్కూల్ ఎడ్యూకేషన్ రిజినల్ జాయింట్ డైరెక్టర్(ఆర్జేడీ) ఈ.విజయలక్ష్మికి అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు సమక్షంలో స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఎం.భాస్కర్, కోశాధికారి ప్రేమ్, ఉపాధ్యక్షుడు రుగేష్, జాయింట్ సెక్రటరీలు ముక్తాధర్, జయంతి రెడ్డి, ప్రచార కార్యదర్శి ఎంవై రవి, ఈసీ ప్రియాదేవ్ ఠాకూర్, ముజాహిద్ వారి కార్యవర్గం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సుదర్శన్, శివ, దామోదర్, శ్రీనివాస్ బాబు, అరుణ, లావణ్య, శశిరత్న, కిరణ్, హేమావతి, గిరిజ, జాంబయ్య, లక్ష్మీపతి, సూర్యప్రకాష్, కిరణ్, శ్రీకాంత్ ఎండీఎం, అజీజ్, సదత్, పరమేష్, సీతారాం, రాజు, జమీల్, పవన్, పూర్ణిమ, రవి, మురళి, ఐజాజ్, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

గ్రంథాలయపరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్

నవతెలంగాణ-కల్చరల్

అపరిష్కృతంగా ఉన్న గ్రంథాలయ శాశ్వత ఉద్యోగుల పదోన్నతులు, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ హామీ నిచ్చారు. నగర కేంద్ర గ్రంథాలయం ప్రాంగణంలో గ్రంథాలయ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీధర్ పాల్గొని గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని, పలు ప్రాంతాల్లో గ్రంథాలయ భవన నిర్మాణం,



ఆధునీకరణ చేపట్టామని తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి అయోధ్య గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు వివరించారు. టీ.ఎన్.జీ.ఓ నాయకులు రాష్ట నాయకులు రాజేందర్, ముజీబ్, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ తదితరులు ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు. నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు ప్రసన్న రామ మూర్తి, కార్యదర్శి పద్మజ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్‌లు పాల్గొన్న సభలో 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఆయాచితం శ్రీధర్ ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి జాదవ్ నర్సింగ్ వందన సమర్పణ చేశారు. గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నవ తెలంగాణ పబ్లికేషన్ స్టాల్ విద్యార్థులను అమితంగా ఆకర్షించింది.

మైసమ్మగుట్ట జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఘట్‌కేసర్



ఆదివారం జరిగే మైసమ్మగుట్ట జాతర ఏర్పాట్లను ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఆదివారం ఘట్కేసర్ మున్సిపాలిటీలో అంగరంగ వైభవంగా జరిగే గట్టుమైసమ్మ జాతర అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి స్థాయిలో జరిగాయి. జాతర సందర్భంగా గ్రామ ప్రజలకు అదేవిధంగా చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు భారీగా సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా మహిళలకు బయో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి వైస్ చైర్మెన్ పలువుల మాధవరెడ్డి, కమిషనర్ వేమనరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి ఆంజనేయులు, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేష్, బీ.ఆర్.ఎస్ నాయకులు కందకట్ల మాధవరెడ్డి, ప్రణయ్‌రెడ్డి, మున్సిపల్ జవాన్ ధర్మేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాంరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి తన జన్మదిన వేడుకలు శనివారం కుటుంబ సభ్యులు, అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా జరుపుకున్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున వచ్చి, కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి, పూల మాలలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె కృష్ణ, టిఆర్ఎస్ యూత్ నాయకులు చిత్రం సాయి, తదితరులు రామిడి రాంరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంగీతంతో మానసిక ఒత్తిడి మాయం



నవతెలంగాణ-కల్చరల్

సంగీతంతో మానసిక ఒత్తిడి మాయం అవుతుందని శాస్త్రీయ సంగీతం పరిరక్షణకు తరచు సంగీత గోష్టులు నిర్వహించాలని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ వి.ప్రకాష్ అన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నిర్వహణలో రాగోత్సవం పేరిట జరుగుతున్న సంధ్యా రాగంలో భాగంగా హైదరాబాద్ సిస్టర్స్‌గా పేరొందిన గాయని హరిప్రియ, శాస్త్రీయ సంగీత గాయని శ్వేతాప్రసాద్, రంజని కుమార్‌ల గాన గోష్ఠి, అశోక్ గుజ్రాలే బృందం వాయులీన విన్యాసం శ్రోతలను రసానందంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి అతిథిగా ప్రకాష్ పాల్గొన్నారు. అకాడమీ చైర్మెన్ దీపికారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సూచన మేరకు శాస్త్రీయ సంగీతాన్ని నేటి తరాలకు అందించలన్న అలోచనతో ప్రముఖుల గాన గోష్ఠిలు ఏర్పాటు చేశామని తెలిపారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ కళాకారులను పరిచయం చేసారు.

ఆలయాల్లో అన్నదానం

నవతెలంగాణ-కంటోన్మెంట్

మహాలయ అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయనగర్‌లోని దేవి నల్ల పోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్ట మైసమ్మ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కల్యాణ్, పుట్టి నరసింహా రామారావు, దుర్గయ్య, బానుక శివ, ప్రేమ్ ముదిరాజ్, రాము గౌడ్, శశిధర్ గౌడ్, అనిల్ గౌడ్, జంపన రవి, మిత్తు, దయా, క్రాంతి, సాయి, నర్సింహా, విట్టల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ శనివారం స్వచ్ఛ్ భారత్

నవతెలంగాణ-హయత్‌నగర్

గాంధీ కలలు కన్న స్వచ్ఛ్ భారత్‌ను ప్రధాని నరేంద్రమోడీ 2019లో స్వచ్ఛ్ భారత్‌ను యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛ్ భారత్ ఆరోగ్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారని, ఆదిశగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్‌నగర్ డివిజన్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ్ ఎల్బీనగర్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలలోని పరిసర ప్రాంతాలు తాగుబోతుల అడ్డాగా మారాయని, విస్కీ సీసాలు, గ్లాసులు చెత్త చెదారంతో ఒక మురికి కూపంగా మారిందన్నారు. పాఠశాలలోని మూత్రశాలలు అంటు రోగాలు వచ్చే విధంగా పూర్తిగా దుర్గంధంతో నిండిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడారు.

సుమారు 1200మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి కేవలం 20 తరగతి గదులు మాత్రమే ఉన్నాయన్నారు. తరగతి గదులు సరిపోకపోవడంతో విద్యార్థులు చెట్లకింద కూర్చొని విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఈవిధంగా బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి నెలకొందన్నారు. చదువుకోవాల్సిన వయసులో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులతో చలగాటమాడుతుందని, వారి జీవితాలను అంధకారంలోకి తోసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 7 కోట్ల రూపాయలు పంపిస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం కలపాల్సిన 3వేల కోట్లను కలిపి పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కేంద్రం పంపిన సొమ్మును తిరిగి పంపేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిద్ర లేచినప్పటి నుండి



మాటిమాటికి ఎల్బీనగర్ మొత్తం నేనే అభివృద్ధి చేస్తున్నా అని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఒక్క రోజైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం గాని, చూడడం గాని, అక్కడ వున్న మూత్ర శాలలు గాని, తరగతి గదులు గాని, తరగతి గదుల కొరత గాని ప్రభుత్వ పాఠశాలలో వున్న సమస్యలను తీర్చడం కోసం ఏ రోజైనా ప్రయత్నం చేశారా అని ప్రశ్నిచారు. ఎమ్మెల్యేకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని, డీఈఓ, ఎంఈఓలను వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, బొంగు రఘు గౌడ్, యాదగిరిగౌడ్, ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగని రాము, ప్రేమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

నవతెలంగాణ-అంబర్‌పేట



రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి మహిళా కళాశాలలో నెల రోజుల పాటు ఆత్మ రక్షణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం ధ్రువీకరణ పత్రాలను ప్రిన్సిపాల్ డాక్టర్ జె. అచ్యుతాదేవి చేతుల మీదుగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఈ కాలంలో ప్రతీ ఆడపిల్లకు ఆత్మరక్షణ విద్య చాలా అవసరమని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగాయని, విద్యార్థులు ఎన్నో ఆత్మ రక్షణ శిక్షణ మెలుకువలను నేర్చుకున్నారన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి, సెల్ఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అమత రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ చిత్ర పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్




కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు ఆర్ వి మహేందర్ కుమార్ అన్నారు. శనివారం కోఠి బ్యాంక్ స్ట్రీట్ కార్యాలయంలో మాట్లాడుతూ. గోషామహల్ నియోజక వర్గంలో ఆరు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఇటీవల నిర్వహించిన సభతో ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని దాంతో పసలేని విమర్శలు ప్రభుత్వంపై చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో ప్రవేశపెడతారని చెప్పారు.

'లాజిస్టిక్స్‌లో కెరీర్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించిన డెలివరీ'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశంలో అతి పెద్ద, పూర్తి స్థాయి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ ప్రదాత డెలివరీ, తమ డెలివరీ ట్రైనింగ్, రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్టు డెలివరీ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ పూజ గుప్తా, అకాడమీ హెడ్ సూరజ్ దత్తా శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. లాజిస్టిక్స్ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకోవాలని తలిచే యువ ఉద్యోగార్థులకు తగిన సాధికారితను అందించే కార్యక్రమం అన్నారు.ప్రవేశ దశ, మిడ్ లెవల్ కార్యకలాపాలలో విధులను నిర్వర్తించేందుకు అవసరమైన ఉద్యోగార్థులకు ఉద్యోగాలు పొందగలరనే హామీని అందిస్తుందని తెలిపారు. ఈ కంపెనీ జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షను తొలుత 25 టియర్, 2 టియర్ మూడు నగరాలైనటు వంటి గంగా నగర్, ఉజ్జయిన్, కురూర్, పురులియా, శ్రీనగర్ తదితర చోట్ల 19 ఫిబ్రవరి 2023న నిర్వహించనుందని చెప్పారు. తద్వారా గుర్‌గావ్‌లో జరిగే ఐదు వారాల శిక్షణ కార్యక్రమం కోసం అభ్యర్థులను ఎంపిక జరుగుతుందని, ఈ శిక్షణలో తరగతి గది శిక్షణతో పాటుగా ప్రాక్టికల్ బోధన ఉంటుందని తెలిపారు. దీనిలో నిర్వహణ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ ఉపకరణాలు, సాఫ్ట్‌స్కిల్స్, పీపుల్ మేనేజ్‌మెంట్ ఉంటాయని, విజయవంతంగా శిక్షణ ముగించుకున్న తరువాత భారత దేశవ్యాప్తంగా డెలివరీ సదుపాయాలలో మేనేజ్‌మెంట్ స్థానాలలో నియమించుకునే అవకాశాలు ఉంటాయన్నారు.పది, పన్నెండవ తరగతి పాస్ లేదా డిప్లొమో హోల్డర్లు అయి ఉండి 22 నుంచి 32 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు, ఇంగ్లీష్ చదవడం, రాయడం వచ్చి ఉంటే ఈ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులను చేరుకోవాలనే తమ దీర్ఘకాలపు లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం ఉండటంతో పాటుగా భారతదేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తోన్న రంగాలలో ఒకటైన లాజిస్టిక్స్‌లో ఉపాధి అవకాశాలను సృష్టించనుందని, తొలి బ్యాచ్ అభ్యర్థులను స్వాగతించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తు న్నామని, డెలివరీ వద్ద వారి వృద్ధి, విజయానికి తోడ్పాటునందించనున్నమన్నారు. ఐదు వారాల శిక్షణ సమగ్రం గా ఉంటుందని, లాజిస్టిక్స్‌లో ఉద్యోగార్థులైన ప్రతిభావంతులను, లాజిస్టిక్స్ రంగంలో యువత రాణించేందుకు అవసరమైన అన్ని నైపుణ్యాలనూ ఈ కార్యక్రమం అందించనుందని వారు తెలిపారు.ఈ ప్రోగ్రామ్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు https://delhiveryrecruitment.hirepro.in వెబ్‌సైట్‌ను చూడవచ్చునని తెలిపారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నర్సాపూర్ లోని చాకలిమెట్ల శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. పార్టీ శ్రేణులు ఉన్నారు.

దుండిగల్

విద్యార్థులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్ పేట



ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు నిరంతర అండగా ఉంటానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివిధ రకాల ఉద్యోగ ప్రకటనలకు సన్నద్ధం అవుతున్న అంబర్ పేట నియోజకవర్గ విద్యార్థులకు శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఉస్మానియా జేఏసీ నాయకులు జంపాల రాజేష్ ,జీనియస్ పబ్లికేషన్ డైరెక్టర్ రఘు, దీపిక ,అంబర్‌పేట సీనియర్ నాయకులు మిర్యాల రవీందర్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు ఉన్నత చదువులు ప్రభుత్వం ఉద్యోగాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇటువంటి సేవ కార్యక్రమాలు నియోజక వర్గ ప్రజలలో నూతన ఉత్సాహాన్ని చేకూరుస్తున్నాయని చెప్పారు. సమాజంలో విద్య ప్రాముఖ్యత ను వివరించి తమకు అనేక రకాలుగా ప్రోత్సాహాన్ని ఇస్తూ ఉస్మానియా లో తాము చేస్తున్న పోరాటాలకు వెన్ను దండుగా ఉంటున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

'దేశ సంపద కార్పొరేట్, హిందూ సామ్రాజ్యవాదులకు దారాదత్తం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



దేశం, దేశ సంపదను కార్పొరేట్ హిందూ సామ్రాజ్యవాదులకు బీజేపీ, బీఆర్ఎస్‌లు దారాదత్తం చేస్తున్నాయని జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి నేషనల్ కన్వీనర్ వడ్డమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. శనివారం హిమాయత్‌నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ స్వరూప్ మాట్లాడారు. మెజార్టీ దళిత బహుజన ప్రజలకు ఈ పార్టీలు రాజకీయ ప్రత్యామ్నాయం కాదన్నారు. బాధిత, పీడిత, శ్రామిక సమాజానికి దళిత బహుజన ప్రజాస్వామిక లౌకిక సోషలిస్ట్ రాజకీయ శక్తులే ఎన్‌డీఎస్ఎఫ్ నిజమైన ప్రత్యామ్నాయం అన్నారు. ప్రయివేటీకరణ విధానాలు, బిల్లులకు పార్లమెంట్‌లో బీజేపీ మోడీ సర్కార్‌కు అనుకూలంగా ఓటు వేసి, నేడు బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్, కేజ్రీవాల్ తదితరులు అంటూ ప్రజలకు ఇటీవల పిలుపునివ్వడం కేసీఆర్ మోసపూరితమన్నారు. దళిత బహుజన జాతుల భవిష్యత్తుకు వ్యతిరేకమన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలకు వ్యతిరేకమ న్నారు.రాజ్యాంగాన్ని రద్దు చేసి దాని స్థానంలో మనువాదం తీసుకుని రావడానికి బీజేపీ మోడీ సర్కార్ చేస్తున్న ప్రయత్నంకు అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుందని ఆరోపించారు. జనవరి-26 రిపబ్లిక్ డే సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, నివాళులు అర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ మోడీ సర్కార్ హటావో..దేశ్ సంహిదాన్ బచావో..అంటూ రాజ్యాంగం రక్షణ కోసం దేశ ప్రజలు ప్రధాని మోడీ, సీఎంలు కేసీఆర్, జగన్ సర్కార్‌లపై తిరుగుబాటుకు సిద్ధం కావాలన్నారు.

ఆక్రమణదారుల నుంచి దేవాలయ భూమిని కాపాడాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

చుడీబజార్ రతన్ దాస్ మఠం కు చెందిన కోట్లాది రూపాయల ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ఆక్రమణలకు యత్నిస్తున్నారని ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని దేవాలయ భూమిని కాపాడాలని స్థానిక బస్తీవాసులు మీనా కరోల్, పూజా సోనీ, బినా సోనీ, లాలీ శర్మ, చందా శర్మ ప్రజా సాంకాలు కోరారు. ఈ మేరకు శుక్రవారం బేగంబజార్ డివిజన్‌లోని చుడీబజార్ రాందాస్ మఠ్ వద్ద బస్తీవాసులు, మహిళా భక్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పానాస్ మఠ్ రతన్దాస్ బాబా సమాధి ఉందని.. 1910లో నిజాం హయాంలో నిజాం ఈ మఠ్ను నలుగురు కమిటీతో కూడిన మదన్లాల్, సూరజ్ మల్లా, మదన్ గోపాల్, సీతారాంలకు అప్పగించారన్నారు. వీరి తదనంతరం సీతారాం మనువళ్ల మధుసూదన్ జోషి, బ్రిజ్ గోపాల్ జోషిలు 30 ఏండ్ల తరువాత ఈ మఠ్ను వచ్చి ఇది తమ సొంత మఠ్ అని.. ఇందులో భక్తులకు తమ అనుమతి లేనిదే లోనికి రాకూడదని.. 30 ఏండ్లుగా పూజలు నిర్వహిస్తున్న పూజారి లక్ష్మీనారాయణ శాస్త్రాలను బయటికి గెంటేసి మఠ్‌కు తాళాలు వేశారని వారు ఆరోపించారు. ఏదైనా కమిటీ మూడేండ్ల కాల పరిమితి ఉంటుందని.. అది రద్దు అయిన తరువాత స్థానిక బస్తీవాసులతో కలిసి కొత్త కమిటీ వేయాల్సి ఉండగా అవన్నీ తుంగలో తొక్కి ఈ మఠ్ తమదేనంటూ మహిళా భక్తులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై షాహినాత్ గంజ్ పోలీసులు, దేవాదాయ శాఖ కమిషనరు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. కేవలం రతన్ దాస్ మఠ్ను వెనుకాల ఖాళీగా ఉన్న కోట్లాది రూపాయల స్థలాన్ని కబ్జా చేసేందుకే బస్తీవాసులు, భక్తులను అనుమతించడం లేదని వారు ఆరోపించారు. ఈ విషయమై త్వరలో మంత్రి కేటీఆర్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి రతన్‌దాస్ మఠ్‌పై జరుగుతున్న ఘటనపై ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభ సంక్ల, తులేన్ కుమార్, రాజేందర్ కుమార్ జైన్, ఓంకార్, శశి కుమార్, విక్రంతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి విడిపించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాక డివిజన్ పరిధిలోని జైస్వాల్ గార్డెన్‌లో బావిని, ప్రభుత్వ భూమి ను కబ్జాదారుల నుంచి విడిపించాలని కోరుతూ జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైస్వాల్ గార్డెన్ పార్కు స్టీరింగ్ కమిటీ చైర్మెన్ సత్యం గౌడ్, అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజు మాట్లాడుతూ కబ్జా భూమిని అధికారులు స్వాధీనం పరుచుకునే వరకు ఉద్యమిస్తామన్నారు. అంబర్ పేట ఎమ్మార్వో పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్‌కు ప్రతీ ఒక్కరు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమేష్ గౌడ్, రాము గౌడ్ ఆంజనేయులు, మధుసూదన్ చారి, యాదవ రెడ్డి, వల్లభ్, కేశవరావు, మోహన్ రావు, శ్రీహరిచారి, రామస్వామి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఫర్ దళిత స్టడీస్ సెంటర్ పరిశీలన

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్‌లో గల, దేశంలోనే మొట్టమొదటి దళిత స్టడీ సెంటర్‌ను ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు, అధికారులు శనివారం పరిశీలించారు. వారితోపాటు దళిత స్టడీ సర్కిల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని వారికి దళిత స్టడీ సర్కిల్ ప్రారంభించుటకు గల కారణాలను, ఉపయోగాలను వివరించారు. అదేవిధంగా ఎంతో అధునాతనంగా సుమారు రూ. 27 కోట్ల వ్యయంతో, సౌకర్యవంతంగా నిర్మించిన, దళిత స్టడీ సర్కిల్ ముందు భాగమును రూ. 14 లక్షలతో ప్రత్యేకంగా కలకత్తాలో తయారు చేయించిన 23 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అందరూ కలిసి పరిశీలించారు. దళిత స్టడీ సర్కిల్ వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యంగా పేద విద్యార్థులు ఇక్కడ అన్ని సౌకర్యాలు పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకొనుటకు, అన్ని పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచామని, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య వచ్చిన నాయకులకు, అధికారులకు వివరించారు. హాజరైన వారిలో చింత నాయి ఎమ్మెల్యే కట్టు మార్నర్ కోయిల్ నియోజకవర్గ ఫ్లోర్ లీడర్ వీసీకే పార్టీ, ఎస్ ఎస్ బాలాజీ ఎమ్మెల్యే తిరుమానూర్ నియోజకవర్గం వీసీకే పార్టీ, రీఛా ఆర్డీ దేవదాసు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్నర్ స్టోన్ చెన్నై, మురుగప్పన్ స్టేట్ కోఆర్డినేటర్ ఎస్ ఏ ఎస్ వై తిండివనమ్, ఎఫ్ ఆర్ కుమార్ ఎక్స్ డైరెక్టర్ సోషల్ వాచ్ తమిళనాడు, డాక్టర్ వీ.ఏ. రమేష్ రతన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ఏ ఎస్ వై, కాకి మాధవరావు రిటైర్డ్ ఐఏఎస్ ఫార్మర్ చీఫ్ సెక్రెటరీ ఆంధ్ర ప్రదేశ్, రామచంద్ర మూర్తి సీనియర్ ఎడిటర్ ..మొదలగువారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చారు.

బీసీ జనగణ చేసి తీరాల్సిందే

నవతెలంగాణ-అడిక్‌మెట్



కేంద్రం బీసీ జనగణ చేసి తీరాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ విఠల్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు, బీసీ జన గణన చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో నూటికి 52 శాతం ఉన్న బీసీలు అసెంబ్లీలో 60 మంది ఉండాలి కానీ 23 మందికి పరిమితమయ్యారన్నారు. పూర్తి మెజార్టీతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీ లెక్కలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తమకు కావాల్సింది బర్లు, గొర్లు, చేపలు,సెలూన్ సెంటర్లు కాదని.. తమకు కావాల్సింది తమ జనాభా ఎంతుందో అంత వాటా అని అన్నారు. ఈ దీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శి భిక్షపతి గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షులు శబరి, బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, పెద్దపల్లి ఇన్‌చార్జి దాసరి ఉష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కని సంజయ్, మహేష్, శ్రీహరి, విజయార్య, రాష్ట్ర సౌత్ జోన్ కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కన్వీనర్ శ్యామ్సన్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్లకు అవమానం జరుగుతోంది



నవతెలంగాణ-ఓయూ

ఓయూ న్యాయ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్లకు తీవ్ర అవమానం జరుగుతున్నదని ఓయూ న్యాయ డీన్ ప్రో. గాలి వినోద్ కుమార్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక అగ్రకుల ప్రొఫెసర్ అవకాశవాదము ఆధిపత్యం కోసం ఇదంతా జరుగుతు న్నదని, ఇది ఎస్సీ ఎస్టీలను ఉద్దేశపూర్వకంగా అవమానపరచడ మేనన్నారు. పూర్తి వివరాలతో త్వరలోనే ఓయూ చాన్సలర్, గవర్నర్ తమిళసైని కలిసి వినతి పత్రం అందజేస్తానని తెలిపారు. అక్కడ కూడా న్యాయం జరగకపోతే ఎస్సీ ఎస్టీ లైంగికదాడుల నిరోధక చట్టం ప్రకారం పోరాటం చేస్తానన్నారు. డిన్స్ మీటింగుకు వెళ్లకుండా నిరసన తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థుల టూర్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో 1978 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్ రోడ్ నంబర్ 12లో ఒకే వేదికపై కలుసుకున్నారు. సెలబ్రిటీ క్రికెట్ కోచ్ బ్రదర్ కేఎం జోసెఫ్ ,అజరుద్దీన్, వెంకటపతి రాజులు శిక్షణ ఇచ్చి చాలా మందిని తీర్చిదిద్దారు. పూర్వ విద్యార్థులు వారి పాఠశాల జ్ఞాపకాలను తిరిగి పొందేందుకు గోవాకు వెళుతున్నారు.

ఆర్థిక కోణంలోనే కాక.. జ్ఞాన వనరుల సేవలను అందుకోవాలి

- దేశ విదేశాల్లో సిటీ కళాశాల విద్యార్థులు లేని రంగమే లేదు
- కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ - ధూల్ పేట్

పూర్వ విద్యార్థులనగానే కేవలం ఆర్థిక కోణంలోనే చూడకుండా విద్యార్థుల్లో జ్ఞాన వనరులను అభివృద్ధి చేసే విధంగా వారి నుండి సేవలను అందుకోవాలని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. కళాశాల ఆలుమ్ని కమిటీ, ఐక్యూఏసి సంయుక్తంగా "నూతన విద్యా విధానం 2020-ఉన్నత విద్యా సంస్థలలో స్థిరమైన శ్రేష్ఠత సాధనలో పూర్వ విద్యార్థుల పాత్ర-అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకులుగా, జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవటానికి కౌన్సిలర్లుగా దోహదపడాలని అన్నారు. పూర్వ విద్యార్థులకు తాము చదువుకున్న కళాశాలతో భావోద్వేగమైన అనుబంధంతో పాటు కొత్త తరం విద్యార్థులకు ఎదుగుదలకు చేయూతనందించే బాధ్యతను కూడా తీసుకోవాలని అన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన పూర్వ విద్యార్థులను గౌరవ అధ్యాపకులుగా నియమించి తద్వారా విద్యార్థుల్లో బోధన, పరిశోధనల్లో ఆసక్తి కలిగించేలా వారి తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలల్లో విద్యార్థులు ఎక్కువగా విదేశాలకు వెళ్లాలనే మోజు ఉండేదని, ప్రస్తుతం మాత్రం విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా రూపొంది పలువురికి ఉపాధి కల్పించాలని భావిస్తున్నారని అన్నారు. పిహెచ్ డి వంటి విద్యార్హతలతో సంబంధం లేకుండా వృత్తిగతమైన ప్రావీణ్యం ప్రాతిపదికన సమాజంలోని వివిధ రంగాలలోని నిష్ణాతులను విద్యాసంస్థలలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టిసెస్ గా నియమించాలని అన్నారు. దేశవిదేశాల్లో సిటీ కళాశాల విద్యార్థులు లేని రంగమే లేదన్నారు. సదస్సులు నిర్వహించి పరిశోధనా పత్రాలు వెలువరించటమే కాదని, ప్రతిపాదిత లక్ష్యాలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సదస్సుకు నిజమైన విజయం లభిస్తుందని అన్నారు. సిటీ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు విశ్వవిద్యాలయాల ఆచార్యులకు రాశిలోనూ, వాశిలోనూ తీసిపోరని అన్నారు. విద్యాసంస్థల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎన్ని కోణాలలో తోడ్పడాలో సదస్సు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

సాహిత్య వ్యక్తిత్వం నేర్పిన కళాశాల సిటీ కళాశాల అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య యస్వీ సత్యనారాయణ అన్నారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థులు ఎన్నిసార్లు కలుసుకుంటే అంత అనుబంధం పెరిగి ఆయా విద్యాసంస్థల అభివృద్ధి చెందుతాయని. తన సాహిత్య వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవటంలో సిటీ కళాశాల ఎంగానో ఉపయోగపడిందని, సిటీ కళాశాల అధ్యాపకులు వద్ద శిక్షణ, క్రమశిక్షణ నేర్చుకున్నానని అన్నారు. మట్టి కాళ్లతో, రబ్బరు చెప్పులతో సిటీ కళాశాలలో అడుగు పెట్టిన తాను ఉపకులపతిగా సాహితీ వేత్తగా ఎదగటానికి ఈ సంస్థ పునాదులు వేసిందని అన్నారు. వీలైనప్పుడల్లా స్వయంగా వచ్చి విద్యార్థులకు భాషా సాహిత్య పాఠాలను బోధిస్తానని హామీ ఇచ్చారు.

నటుడు కావడానికి ప్రధాన కారణం సిటీ కళాశాలే.. - సినీనటుడు తిరువీర్..

తాను నటుడు కావడానికి ప్రధాన కారణం సిటీ కళాశాలలోని వాతావరణమేనని సినీ నటుడు తిరువీర్ అన్నారు. ముగింపు సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సిటీ కళాశాలలో జరిగే సినిమా షూటింగ్ సందడి చూసి స్ఫూర్తి పొంది తాను ఎప్పటికైనా సినిమా హీరో కావాలని కలలు కన్నానని, ఇవ్వాళ ఆ కల నిజమై ఒక అతిథిగా చదువుకున్న కళాశాలకు రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జార్జిరెడ్డి సినిమాలో తాను పోషించిన లాలన్ సింగ్ పాత్ర అన్నా, సిటీ కాలేజీలోని అజామ్ హాల్ అన్నా తనకెంతో ఇష్టమని అన్నారు. తాను సిటీ కళాశాల పరిసరాలకు ఎప్పుడు వచ్చినా కాలేజీ తో సెల్ఫీ దిగటం తనకొక మధురానుభూతి అని అన్నారు.

ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాల భాస్కర్ అధ్యక్షత వహించిన సదస్సును కన్వీనర్ డాక్టర్.జె.నీరజ సమన్వయం చేశారు. సదస్సు సంచాలకులు డాక్టర్. పావని రెండురోజుల సాంకేతిక సమావేశాల గురించి నివేదిక సమర్పించారు. సదస్సులలో డాక్టర్.రవిచంద్ర, డాక్టర్.సీతారాం, డాక్టర్.అయోధ్యా రెడ్డి, డాక్టర్. రజని, ఫర్హత్ నాజ్నీన్ తదితరులు పాత్ర సమర్పణ చేశరు. డాక్టర్.ఝాన్సీ వందన సమర్పణ చేశారు.



మంత్రి హరీశ్‌రావుతో ఔటా బృందం భేటీ

నవతెలంగాణ-ఓయూ

ప్రొ. జి. మల్లేశం నేతృత్వంలోని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఔటా బృందం ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావుతో శనివారం భేటీ అయింది. సీపీఎస్ అమలు లేదా ఓల్డ్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించటం చేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఏండ్లుగా అధ్యాపకులు పెన్షన్ విషయమై ఆందోళనకు గురవుతున్నారని వెంటనే సీపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన మంత్రి ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న బడ్జెట్‌లో సీపీఎస్ పెన్షన్ బడ్జెట్‌కు సంబంధించిన కేటాయింపులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పటం పట్ల అధ్యాపకుల బందం మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది. సంవత్సర కాలంగా తాము చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడు చివరి దశకు చేరాయని ఈ సందర్భంగా ఔటా ఉపాధ్యక్షుడు ప్రొ.జి. మల్లేశం ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే ఉస్మానియా అధ్యాపకులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కానున్నయని స్పష్టం చేశారు. ఔటా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ప్రొ. సరస్వతమ్మ, ఔటా కోశాధికారి డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, సీపీఎస్ సాధన సమితి నుంచి డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రొ. సూర్య ధనుంజయ్, ప్రొ. మంగు, డాక్టర్ సాధన, డాక్టర్ నర్సింహ్మా, డాక్టర్ బి. రవిందర్ రెడ్డి ఉన్నారు.

సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్, హబీబ్ ఫాతిమా నగర్‌లో గల అతిపెద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో యూనియన్ సభ్యులైన సుమారు 600 మంది సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు నూతన సంవత్సరం డైరీలు, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి హాట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్, తెలంగాణ స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ మహమ్మద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఇలాగే వేడుకలు చేసుకుంటామని, అందులో భాగంగానే డైరీలను పంపిణీ చేశామని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ విఠల్, చైర్మెన్ యాదగిరి, యూనియన్ నాయకులు కొలను కష్ణ, బంగారి, రహీం, రమేష్ నాయక్, టైసన్, శివాజీ, శ్రీను, భీమయ్య, యూనియన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ


నేటి బాలలే రేపటి పౌరులు కావున పసి పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు, ఈ సమాజం తగిన శ్రద్ధ తీసుకోవాలనే సందేశాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హెల్తీ బేబీ షో కార్యక్రమాన్ని శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధి లాలాపేట్ శాంతి నగర్ నఫీజ్ గార్డెన్‌లో నిర్వహించారు. కేంద్ర మంత్రి 3 నెలల నుంచి 13 నెలల చిన్నారులకు కిట్స్ సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్ష లేకుండా చదివించాలని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని తీసుకో వడం జరిగిందన్నారు. సరైన సమయంలో టీకా లు ఇప్పించడం, తల్లి పాలే బిడ్డకు మంచి ఆహారం అని ప్రజల్లో చైతన్యం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ బేబీ షో కార్యక్రమాలు డివిజన్ స్థాయిలోను నిర్వహి స్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కావ్య కిషన్ రెడ్డి మాజీ మేయర్ బీజేపీ నాయకురాలు బండ కార్తీక రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు, స్థానిక నేతలు అనిత, సత్యవతి, సారంగపాణి, వీరన్న, రామ్‌వర్మ, నాగేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ అర్చక ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో దేవాలయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని గంగు ఉపేంద్ర శర్మ శనివారం కలిశారు. ఈ ముకఓఎ న్యూ ఇయర్ డైరీ 2023 ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించామని చెప్పారు ఈ కార్యక్రమంలో జేఏసీ సిహెచ్ అధ్యక్షులు బద్రీనాథ్ చార్యులు సి.హె.చ్. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాం డూరి కృష్ణమాచారి. ఉపాధ్యక్షులు రాజేశ్వరి శర్మ తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రమణారావు, మహేష్ శర్మ పాల్గొన్నారు.



హై కోర్ట్ జడ్జి జస్టిస్ ఇ.వి.వేణు గోపాల్ ను స్థానిక సీనియర్ న్యాయవాది ఎ. వి. రమణతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి అభినందించిన రాష్ట్ర మున్నూ రు కాపు మహిళ కో -కన్వీనర్ మెతుకు హేమలత పటేల్ తదితరులు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

శిక్షణ శిబిరంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

గోవా మహానగరంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో వేస్ట్ మేనేజ్మెంట్ రీసెర్చ్ సెంటర్‌లో తెలంగాణ జీహెచ్‌ఎంసీ, మహారాష్ట్ర, మిజోరం, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజా ప్రతిని ధులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, పబ్లిక్ సర్వీస్ సౌకర్యాలు, న్యాయపరమైన అంశాల మీద ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ అభివద్ధి పరచడంలో మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆలోచన మరియు అభివద్ధి నిబద్ధతతో కూడిన పాలనలో రోజుకు 6500 మెట్రిక్ టన్నుల చెత్త సేకరించి శుద్ధి చేసి మండే గుణం గల వ్యర్థాలతో 19.80 మెగావాట్లు విద్యుత్ ప్లాంట్‌ను పెంపొందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కంప్రెసర్ బయోగ్యాస్ 5 టీబీడీ కెపాసిటీ గల రెండు ప్లాంట్లను ఏర్పాటు చేసి చెత్త ద్వారా ఆదాయాన్ని సమకూ ర్చుకోవడం జరుగుతుందన్నారు. గ్రేటర్ నగరంలో రోజు వారి చెత్త సేకరణను నిర్వహించడం మూలంగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఏటా ఒక అంశంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జీహెచ్‌ఎంసీ అవార్డులు పొందుతున్న దన్నారు. తెలంగాణ ప్రభుత్వం టీఎస్ బీ పాస్ మున్సిపాల్టీ యాక్ట్ 2019 ద్వారా ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ కన్స్ట్రక్షన్ లాండ్ డెవలప్మెంట్, ఇతర నిర్మాణ అనుమతులను సులభతరం చేసిందన్నారు, అలాగే సిటిజన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో తొలి మహిళ డిప్యూటీ మేయర్ గా పదవి బాధ్యతను స్వీకరిం చడం, హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగస్వామి అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు రోజా దేవి, దేదీప్య, ఇతర రాష్ట్ర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

28 నుంచి హెచ్ఐసీసీ-నోవోటెల్‌లో సూత్ర ప్రదర్శన



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రస్తుతం పెండ్లీల సీజన్ నడుస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో నూతన వధూవరుల కోసం ప్రత్యే కంగా వెడ్డింగ్, బ్రైడల్ కలెక్షన్లను సూత్రా ప్రీమియం ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను తీసుకువచ్చింది. శనివారం బంజారాహిల్స్‌లో యువతులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ జనవరిలో 'సూత్ర' షాపింగ్ చేసేవా రికి అద్భుత మైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమైందనీ, దేశవ్యాప్తంగా టాప్ డిజైనర్లు సష్టించిన వివాహ, వధువు డిజైనర్ దుస్తులు కోసం బ్రాండ్ కొత్త క్యూరేటెడ్ సేకరణలను చూడాలని కోరారు. సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ప్రీ-లాంచ్ సెలబ్రేషన్ నగరంలోనీ హెచ్ఐసీసీ-నోవోటెల్లో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫ్యా షన్ దుస్తులు, వధువు దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు, చీరలు, క్లచ్‌లు, ఇంటి అలంకరణ వస్తువులు, గిఫ్ట్ ఐటమ్స్ తదితర వస్తువులు ఉంటాయని, డెస్టినేషన్ షాపింగ్' అనుభవాన్ని అందించాలని సూత్రా లక్ష్యంగా పెట్టుకున్నట్టు నిర్వహకులు తెలిపారు

అద్భుతం అభినయ నాటికలు

- అభినయ నాటక పరిషత్‌ను ప్రారంభించిన

తెనాలి శ్రావణ్ కుమార్

గత 16 సంవత్సరాలుగా అభినయ నాటక పరిషత్, ఎన్.టి.ఆర్ శత జయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం జనవరి 12వతేది నుండి 14వ తేదీ వరకు గద్దె వెంకటేశ్వర్లు స్మారక కళా వేదిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జరిగాయి. 17వ రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభమైయ్యాయి. ఈ నాటిక పోటీలు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డా.చదలవాడ అరవిందబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, టీడీపీ స్టేట్ సెక్రెటరీ నల్లపాటి రామచంద్ర ప్రసాద్,టిడిపి అధికార ప్రతినిధి దామరచర్ల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి నాయుడు ఓంకార్, ఫిరంగిపురం టిడిపి మండల కార్యదర్శి నరసింహారావు, టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి గద్దె లక్ష్మీ, వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, నరసరావుపేట రంగస్థలి అధ్యక్షులు బాజి, అభినయ నాటక పరిషత్ నిర్వాహక కార్యదర్శి గుంటుపల్లి రమణబాబు పాల్గొనగా అభినయ నాటక పరిషత్



వ్యవస్థాపకుడు అభినయ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాటకంతో నట ప్రస్థానం మొదలెట్టిన అన్న నందమూరి తారకరామారావు అంచెలంచెలుగా తెలుగుజాతి గర్వించేలా ఎదిగిన వైనాన్ని వివరించి ఆయన శత జయంతి ఉత్సవాలను నిర్వహించడం సముచితమని అభినయ శ్రీనివాస్ ని అభినందించారు. డా.చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పొనుగుపాడు లో సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్న తీరుని ప్రశంసించారు. మిగతా అతిధులు అభినయ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నాటిక ప్రదర్శనలు జరిగాయి.

మొదటి ప్రదర్శన 'నాన్నా నేనొచ్చేస్తా'

అంజనారాధోడ్ థియేటర్స్ చిలకలూరిపేట వారి నాటిక "నాన్న నేనొచ్చేస్తా" నాటకీకరణ గంటా రాజేశ్వరి, రచన తాళాబత్తుల వెంకటేశ్వరరావు, దర్శకత్వం ఆర్ ఎస్ ఆర్. నాయక్, సంగీతం సాయి దేవ్.

ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉన్న మన భారతీయ వివాహ వ్యవస్థ. నేడు ముక్కలవుతుంది. అగ్ని సాక్షిగా నూరేండ్లు కలసి జీవించ వలసిన భార్య భర్త లు అర్ధారంగా విడిపోతున్నారు. నాన్న మా ఇంటికి ఎప్పుడు వస్తారు అని అడగ వలసిన కూతురు. నాన్న నేనొచ్చేస్తా. అని అడిగే పరిస్థితి ఎందుకు వస్తుంది. తల్లిదండ్రలు పిల్లను అతి గారాబంగా పెంచి వాళ్ళు అడిగినవన్నీ కాదనకుండా సమకూర్చినప్పుడు ఇటువంటి సమస్యలు ఎదురౌతాయి. అటువంటి.సమస్య. సావిత్రి. రాఘవ దంపతులకు ఎదురైంది. కూతురు సుధ. భర్త రాఘవ ను. ప్రేమించి తల్లిదండ్రులను వప్పించి పెండ్లి చేసుకొని. చిన్న మాట పట్టింపులకు. పుట్టింటి వైపు పరుగులు పెడుతూ. నాన్న నేనొచ్చేస్తా అని వచ్చిన కూతురు జీవితాన్ని. తన జీవితంలో అనుభవాలను పాఠాలు చెప్పి. కూతురు సుధ కళు తెరిపించి.ఆ జంటను ఒకటి చేసి కాపురాన్ని చక్కదిద్దే తల్లిగా సావిత్రి. బాధ్యత తీసుకొని కథ సుఖాంతం చేస్తుంది.

"మృత్యుపత్రం" నాటిక

ప్రభుత్వ ఆస్పత్రి అంటే దేవాలయాలుగా అక్కడ డాక్టర్స్ కాంపౌండర్స్‌ను స్టెప్ ని అందరిని దేవునిగా తలుస్తారు రోగులు. వారి బంధువులు. కానీ అదే ప్రభుత్వ ఆస్పత్రులు రాబందుల నిలయమై బాధితుల రక్తాన్ని లంచం రూపంలో తాగేస్తుంటే ఏ దేవుడు దిగి వస్తాడు.మానవ రూపం లో మానవత్వాన్ని చూపెట్టె ఒక వృద్ధు రాలను. నేటి స్వార్ధ పూరితమైన వ్యవస్థ ఎలా ఆమెను ఎలా మోసం చేసిందో. మృత్య పత్రం నాటిక తెలియచేస్తుంది.

రెండో ప్రదర్శన మృత్యు పత్రం

ఆర్ధిక భారంతో భార్య బిడ్డను. వదులు కున్న ఆటో డ్రవర్ నారాయణ.



డబ్బుకోసం ఎంత నీచానికైనా దిగజారి. ప్రమాదంలో చనిపోయిన ఒక కుర్రాడి శవాన్ని. ఇంటికి చేర్చడానికి. శాంతమ్మ అనే ఒక వృద్ధురాలును మోసం చేసి డబ్బు గుంచుకుంటాడు. అతనితో పాటు పోలీస్. డాక్టర్.ఇలా అందరూ ఆమె ఆపరేషన్ కు తెచ్చుకున్న డబ్బంతా బెదిరించి భయ పెట్టి తీసుకొంటారు. పోస్టు మార్టమ్ రిపోర్ట్ లో ఆమె బిడ్డ గా రాస్తారు. కానీ ఆ బిడ్డ తన బిడ్డ కాదని ఆటో క్రింద పడి చావు బతుకుల్లో కొట్టు కొని నా చేతుల్లో చని పోయాడని. ఇక్కడకు తీసుకొచ్చును అని చెపుతుంది. అది విన్న ఆటో డ్రవర్ నారాయణ లోపలికెళ్ళి బాడీ చూసి అయ్యో నా బిడ్డను నేనే చంపుకున్నానని. ఆ మానవతా మూర్తి శాంతమ్మ కు సాష్టాంగ పడతాడు. మానవత్వాన్ని మరచిన ప్రతీ మనిషి మృత్యువుతో సమానం అని సందేశమిస్తూ ముగుస్తుంది మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్. రచన ఎం రవీంద్ర బాబు. దర్శకుడు ఎం భవాని సంగీతం తేజ్.

రెండవ రోజు కార్యక్రమం

రెండో రోజు అతిథులుగా కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం కమిటీ నిర్వాహకులు వంకాయలపాటి సూర్యనారాయణ, రాష్ట్ర రైతు కూలి సంఘం అధ్యక్షులు యర్ర రాధాకృష్ణ, అభినయ నాటక పరిషత్ నిర్వాహక కార్యదర్శి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి(వలి మాస్టర్), ప్రముఖ బిల్డర్ కనుమూరి రమేష్, డా.కాకుమాను నాగేశ్వర రావు, అభినయ థియేటర్ ట్రస్ట్ ట్రస్టీ గుంటుపల్లి కృష్ణారావు, బిల్డర్ ముద్దా రమేష్, గుంటుపల్లి గంగాధర్,టీచర్ తూము పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొనగా కార్యక్రమాన్ని వ్యవస్థాపకులు అభినయ శ్రీనివాస్ నిర్వహించారు. అనంతరం రెండు నాటికలు ప్రదర్శించ బడ్డాయి.

అగ్ని సంస్కారం నాటిక

మానవ సంబంధాలు మరుగున పడుతున్న రోజులు చివరకు రక్త సంబధీకులను కూడా శత్రువులుగా హంతకులుగా మార్చేస్తుంది నేటి వ్యవస్థ దివాకర్ వృత్తి లాయర్ కానీ అన్యాయానికి కొమ్ము కాస్తూ. చివరకు ప్రేమిచి పెండ్లాడిన భార్యను సైతం తన పేరనున్న ఆస్తికోసం. కన్న కొడుకుతో కలసి చంపాలని చూస్తాడు స్పృహ కోల్పోయిన భార్య విద్యా చనిపోయిందని భావించి కొడుకు వియ్యంకుడుతో కలసి ట్రైన్ లో విడిచి వచ్చేస్తారు. ఆమె చని పోయిందని సమయాన్ని నమ్మించి ఆస్తిని అనుభవిస్తున్న సమయంలో ఆమె చేరదీసి పెంచిన కొడుకుతో అదే ఇంటికి అద్దెకు దిగుతుంది. ఆమెను చూసి షాక్ తిన్న తండ్రి కొడుకు ఆమె బతికే ఉందని గ్రహించి మరోమారు చంపే ప్రయత్నంలో ఆమె తుపాకీతో వారిద్దరిని కాల్చి చంపేస్తుంది. మానవత్వం లేని ఇలాంటి మానవ మృగాలు సమాజం లో తిరిగితే సమాజం చెడిపోతుంది వారికి ఇదే సరైన శిక్ష అని తెలియచేస్తుంది. అగ్ని సంస్కారం నాటిక తెలియచేస్తుంది. అభినయ ఆర్ట్స్ గుంటూరు వారు 13.1.2022.తేదీన గుంటూరు జిల్లా పొనుగుపాడు గ్రామంలో అభినయ నాటక పరిషత్ లో మొదటి ప్రదర్శన రచన ఎ.రాహుల్ మూలకథ శిష్టా చంద్రశేఖర్, దర్శకత్వం ఎన్. రవీంద్రారెడ్డి

అదే రోజు రెండవ నాటికగా సద్గురు కళా నిలయం గుంటూరు బహురూపి నాటికని ప్రదర్శించారు. నేటి ఆధునిక సమాజంలో ప్రాచీన కళా సంప్రదాయాలు మరుగున పడిపోతున్నాయి. వాటి నమ్ముకొని ఆ కళా ప్రదర్శనల పై ఆధార పడి బతుకుతున్న ఎందరో వృత్తి కళాకారులు నేడు ఆకలితో అలమటిస్తున్నారు. అదే భగవత్ సంప్రదాయాన్ని నమ్ముకొని తన కుటుబంతో గ్రామ గ్రామాలు తిరుగుతూ. బ్రతుకుతున్న రామశర్మకు ఒక గ్రామంలో ప్రదర్శనకు ఆ గ్రామ సర్పంచ్ అనుమతి నిరాకరించి వెళ్ళమని శాసిస్తాడు. ఆకలితో మా కుటుంబం ప్రాణాలను ఈ ఊర్లో విడిచి పెడతాము కానీ ఈ గ్రామంలో ప్రదర్శన చేయకుండా వెళ్లానని. అయిన ఈ కళ మీదే బ్రతకాలి కాదు. ఈ ప్రాచీన సంప్రదాయాన్ని బ్రతికించు కోవాలనే నా తపన. ప్రదర్శించి. ఆ సర్పంచ్ కళ్ళు తెరిపిస్తాడు. శిష్టా చంద్ర శేఖర్ రచించిన ఈ నాటిక కె. వి. ప్రసాద్ దర్శకత్వం వహించారు.

మూడవరోజు తొలి ప్రదర్శన 'ప్రక్షాళన'

నేటి ఆధునిక ప్రపంచంలో పిల్లలను పెంచడమే తల్లితండ్రులకు పెద్ద పరీక్షగా మారింది. ముఖ్యంగా తల్లి అతి గారాభం పిల్లల భవితకు సవాల్ గా మారిందనడానికి ప్రక్షాళణ నాటిక ఒక ఉదాహరణ. కృష్ణయ్య, రాధమ్మ దంపతుల గారాల కొడుకు శరత్ అమ్మ గారాభంతో ఆడింది ఆట పాడింది పాటలా సాగుతోంది అతని జీవితం. ఫేస్ బుక్ లో పరిచయమైన అమ్మాయి కోసం అదే కాలేజీలో చేరుతాడు. అయితే ఆ అమ్మాయి దూరపు బంధువు పెదనాన్న కూతురు వరసకు చెల్లి అవుతుంది. అయిన తను ప్రేమించానని వెంట పడతాడు. ఆమె నిరాకరిస్తుంది. ఆ కోపంతో ఆమెను పాడుచేసి చంపేస్తాడు శరత్. ఆ నిజం తెలుసుకున్న తండ్రి పోలీసులకు పట్టివ్వాలని చూస్తాడు. తల్లి ప్రేమ వద్దని అతన్ని అడ్డుకుంటుంది. కానీ తరువాత ఆ తల్లి కొడిక్కి అన్నంలో విషం కలిపి చంపేస్తుంది. వావి వరసలు మరచి తల్లికి చెల్లికి కూడా తేడా తెలియని ఇలాంటి ఉన్మాది బతికితే, రేపు మరో చెల్లిని తల్లిని ఇలాగే పాడుచేస్తాడు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను అని తల్లిగా తన ఆవేదన తెలిచేస్తుంది. ఒక తప్పు జరిగితే ఆ ప్రక్షాళణ తన ఇంటి నుంచి ప్రారంభం కావాలని ఈ ప్రదర్శన తెలియచెబుతుంది. ఉషోదయ కళానికేతన్, కట్రపాడు గుంటూరు ఈ నాటికని చెరుకూరి సాంబ శివరావు రచన దర్శకత్వంలో ప్రదర్శించారు.

రెండో ప్రదర్శన రాజరాజ చోరులు

ధనం మూలం మిదం జగత్తు అన్నారు. డబ్బు కోసం ఎవరు ఎంతకైన తెగించగలరు. అయిన వారైనా, పరాయి వారైనా, చివరకు డబ్బు ఆశ ఎదుట మనిషిని హత్యకు కూడా ప్రేరేపిస్తుంది. బైటకు అందరూ రాజులే,డబ్బు వస్తుందంటే అందరూ చోరులే. చివరకు దురాశ దుఃఖానికి చేటు అని శంకరమంచి పార్ధసారధి రచన వై.బుచ్చయ్య చౌదరి దర్శకత్వంలో కళానికేతన్ వీరన్న పాలెం నాటికని ప్రదర్శించారు.

అనంతరం ముగింపోత్సవం జరిగింది.

పొనుగుపాడులో శ్వాశ్వత సాంస్కృతిక వేదికకు కృషి

ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో జరిగిన అభినయ నాటక పరిషత్ -2023 ఎన్. టి. ఆర్. శత జయంతి ఉత్సవాలు 17వ రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ముగిశాయి. ముగింపోత్సవానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నాటక పరిషత్ నిర్వహించడం ప్రసంశనీయమని,17సంవత్సరాలుగా తాత్కాలిక వేదిక నిర్మించుకొని పరిషత్ నిర్వహించడం చాలా శ్రమతో కూడుకున్నదని శ్వాశ్వత వేదికకు కృషి చేస్తానని, యుగపురుషులు ఎన్టీఆర్ నాటకరంగం నుండి సినీ ప్రపంచానికి పరిచయమై తెలుగు నేలను ఏలి మహనాయకుడయ్యారన్నారు. అనంతరం నాటకరంగంలో విశేషమైన కృషి చేసిన ప్రఖ్యాత రంగస్థల నిర్వాహకులు,నటులు,దర్శకులు ఎస్. ఎమ్. బాషాకు అభినయ రంగస్థల పురస్కారం ప్రధాన చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర బులియన్ మార్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్, దుగ్గిరాల సబ్ రిజిస్టార్ అద్దంకి నవ కుమార్,సత్తెనపల్లి ప్రగతికళా మండలి గౌరవాధ్యక్షులు నూతలపాటి సాంబయ్య,రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి గద్దె లక్ష్మీ, అభినయ థియేటర్ ట్రస్ట్ ట్రస్టీలు క్రోసూరి సుబ్బారావు,గుంటుపల్లి కృష్ణారావు, ఇక్కుర్తి మాజీ ఎంపీటీసీ కనుమూరి రమేష్, పరిషత్ నిర్వాహక కార్యదర్శి గుంటుపల్లి రమణబాబు, ఎస్. వి.ఆర్. డ్రగ్స్ ప్రవేట్ లిమిటెడ్ సీనియర్(ఆపరేషన్స్) జనరల్ మేనేజర్ కొంగర శ్రీనివాస రావు, రచయిత జానీబాషా, హైకోర్టు లాయర్ తూము వేణు, బిజినెస్ కన్సల్టెంట్ గుర్రం అప్పారావు, బిల్డర్ ముద్దా రమేష్ పాల్గొనగా ప్రసంగించారు అనంతరం బహుమతి ప్రదానం జరిగింది.

ఉత్తమ ప్రదర్శన: 'ప్రక్షాళన' ఉషోదయ కళా నికేతన్, కాట్రపాడు,గుంటూరు జిల్లా,

ద్వితీయ ఉత్తమ ప్రదర్శన: 'నాన్నా నేనొచ్చేస్తా' అంజనారాధోడ్ థియేటర్స్,చిలకలూరిపేట,

ఉత్తమ నటుడు: బసవరాజ్ జయశంకర్(బహురూపి),

ఉత్తమ నటి: ఎస్. అమృతవర్షిణి(ప్రక్షాళన),

ఉత్తమ ప్రతినాయకుడు: రామ్ తేజ(ప్రక్షాళన),

ఉత్తమ హాస్యనటుడు:పూర్ణా సత్యం(రాజ రాజ చోరులు),

ఉత్తమ రచన: శిష్టా చంద్రశేఖర్(బహురూపి),ఉత్తమ సంగీతం: సురభి నాగరాజు,సి.ఎమ్.నాగధర్(బహురూపి),ఉత్తమ దర్శకుడు: చెరుకూరి సాంబశివరావు(ప్రక్షాళన),ఉత్తమ క్యారెక్టర్ నటుడు: ఇ. పున్నయ్య చౌదరి(ప్రక్షాళన), ఉత్తమ లైటింగ్: ఎమ్.భీమ్ కుమార్(మృత్యుపత్రం),ఉత్తమ రంగాలంకరణ: ఎల్.అనిల్ (మృత్యుపత్రం), ఉత్తమ సహాయ నటుడు:ఎన్. రవీంద్రారెడ్డి(అగ్ని సంస్కారం),ఉత్తమ సహాయ నటి: టి.లక్ష్మీ(అగ్ని సంస్కారం), ఉత్తమ ఆహార్యం: పి.కోటేశ్వరరావు(బహురూపి),

జ్యూరి బహుమతులు:

సిహెచ్.సత్యనారాయణ (బహురూపి), ఎస్. కె.డి.హసన్(నాన్నా నేనొచ్చేస్తా), వై.భవాని(మృత్యుపత్రం)

ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు అభినయ శ్రీనివాస్ విజయవంతంగా నిర్వహించారు.

- గద్దె శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్

అమర వీరుల స్మారక స్తూపం త్యాగాలకు ప్రతీక

నవతెలంగాణ-కల్చరల్



రాష్ట్రం కోసం జరిగిన తొలి ఉద్యమంలో ఎందరో బలి అయ్యారని వారి త్యాగాలకు ప్రతీక గా నిలిచిన అమర వీరుల స్మారక స్తూపం ను పరిరక్షించుకోవలని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి జీ. కిషన్ రెడ్డి కోరారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై 1969 తెలంగాణ ఉద్యమ కారుల సం ఘం నిర్మాహించిన సభకు ముఖ్య అతిధిగా ఆయన హాజరై నాటి ఉద్యమ కారులను సత్కరించి మాట్లాడారు. సంఘం నాయకులు మెచి నేని కిషన్ రావు, ఎమ్మెల్యే రఘునందన రావు, సుదర్శన్, వై.కృష్ణ, రేజేంద్ర తదితరులు పాల్గొన్నారు

కట్లపూల దడి కవితలు తెలంగాణ బతుకులు

నవతెలంగాణ-కల్చరల్



కె కల్పనా రెడ్డి రచించిన కట్లపూల దడి కవితలు తెలంగాణ బతుకులకు ప్రతీక అని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ప్రముఖ రచయిత్రి తుమ్మల కల్పనా రెడ్డి రచించిన కట్ల పూల దడి పుస్తక సమీక్ష సభ తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సమా వేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చందర్ మాట్లాడుతూ.. కల్పనా రెడ్డి తన మనసులోని భావాలను తెలంగాణ యాసలో అద్భుతంగా వ్యక్తపరిచారని తెలిపారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ మాట్లా డుతూ. తెలంగాణ ఉద్యమ చరిత్రను కల్పనా రెడ్డి కవితల రూపంలో వ్యక్తపరిచారని తెలిపా రు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ అస్తి త్వాన్ని కవితల రూపంలో అభివ్యక్తీకరించారని భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు ప్రముఖ కవి నాగేశ్వరం శంకరం పుస్తక సమీక్ష చేశారు. తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, తెలంగాణ భాష సాంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మూల విజయ రెడ్డి పాల్గొన్నారు.